18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 24 నవంబర్ 2024 | పేజీలు 16





# శ్రీ సత్యసాయి సేవలు ఆదర్శనీయం

## రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

04



శ్రీ సత్యసాయి జయంతి వేడుకలకు విచ్చేస్తున్న గవర్నర్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు




# ఆ వైద్య విద్యార్థులు.. దొడ్డి దారి దొంగలు!

"వారికి ఆడడం రాదు, అసలు ఆ ఆటలే తెలియదు. ఏ స్పోర్ట్స్ లోను పాల్గొని ఆడిన దాఖలాలు లేవు. అయినా ఆయా పోటీల్లో ఆయా ఆటల్లో ఆటగాళ్ల పక్కన స్టాండ్ బై కింద ఎప్పుడు పేర్లు చేర్చారో, చేర్చుకున్నారో తెలియదు గాని కరెక్ట్ సమయానికి అది కూడా ఎంబీబీఎస్ సీట్లు భర్తీ చేసే సమయానికి స్పోర్ట్స్ కోటా కింద ఉచితంగా ఎర చూపి గాలం వేసి చేపలు పట్టినట్టుగా ఎగసి పట్టారు ఉచితంగా ఎంబిబిఎస్ సీట్లు చేజిక్కించుకున్నారు."

**అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్**

- స్పోర్ట్స్ కోటా కింద ఎంబిబిఎస్ ఉచిత సీట్లకు గాలం
- ఆటే తెలియదు స్టాండ్ బై కింద పేర్లు చేరిక
- ఆ కోటా కింద చేరికకు రూ.కోట్లలో చేతులు మారిన వైనం
- కీలకంగా వ్యవహరించిన ఓ ఉన్నత అధికారి ఓ పాలకుడు

మిగతా 2లో

### అర్హులకు అన్యాయం..

ఏంది ఈ కథ ఎవరికి అన్యాయం జరిగింది, ఆ దొడ్డి దారిలో చేరిన ఆ వైద్య విద్యార్థులు ఎవరు? వీరి చేరిక వల్ల ఎందరో అర్హులైన బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు ఆ ఎంబీబీఎస్ సీట్లు రాకుండా పోయాయి తెలియాలంటే మీరు ఈ కథనం కాసింత ఆలకించాల్సిందే. స్పోర్ట్స్ కోటా కింద ఎంబీబీఎస్ సీట్లు భర్తీ చేయాలంటే కచ్చితంగా ఆ విద్యార్థి ఆ ఆట గురించి తెలియడమే కాకుండా కచ్చితంగా రాష్ట్రస్థాయి లేదా నేషనల్ స్థాయిలో ఆట ఆడి తీరి ఉండాలి, అంతేకాదు ఆ విద్యార్థి ఐడెంటిపై కూడా అయి ఉండాలి. అప్పుడే ఆ విద్యార్థికి ఉచిత ఎంబీబీఎస్ సీటు స్పోర్ట్స్ కోటా కింద కేటాయించే అవకాశం ఉంటుంది. కానీ అది ఏది లేకుండానే రాష్ట్ర వ్యాప్తంగా ఏపీ స్పోర్ట్స్ అకాడమీ వారు కొందరు విద్యార్థులను( ఆట ఆడని వారు ఆట తెలియని వారు ) ఆ స్పోర్ట్స్ కోటా కింద అది కూడా స్టాండ్ బై పేర్లను నమోదు చేయించి ఉచిత ఎంబిబిఎస్ సీట్లు వారికి వచ్చేలా చేశారని తెలిసింది. దీనివల్ల ఎందరో బడుగు బలహీన వర్గాలకు చెందిన తెలివితేటలున్న విద్యార్థులు నష్టపోవాల్సి వచ్చిందని పలువురి వాదన. ఇలా భర్తీ అయిన సీట్లలో దాదాపు పదుల సంఖ్యలోనే విద్యార్థులు ఉచిత ఎంబిబిఎస్ స్పోర్ట్స్ కోటా కింద సీట్లను ఒడిసి





రైతులకు మేలు చేసేలా

# ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది

**అధికారులు కూడా రైతులకు మేలు చేసేలా పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురం మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం బెలుగుప్ప మండలం నర్సాపురం గ్రామ పరిధిలో కొత్త రైల్వే స్టేషన్ నిర్మాణానికి 17.97 ఎకరాల విస్తీర్ణంకు సంబంధించి డి.ఎల్.ఎన్.సి సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బెలుగుప్ప మండలం నర్సాపురం గ్రామ సర్వే నెంబర్ 177లో విస్తీర్ణం 9.92 ఎకరాలు మరియు సర్వేనెంబర్ 178 లో విస్తీర్ణం 8.05 ఎకరాలు మొత్తం 17.97 ఎకరాల కొత్త రైల్వే స్టేషన్ నిర్మాణం కోసం 17 మంది రైతులు రైల్వే లైనుకు సంబంధించి వారి నుండి ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయించిన ధర ఎకరాకు 6.25 లక్షలు వరకు వస్తుందని, కానీ రైతులు బహిరంగ

మిగతా 2లో



### వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాచార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి మూల విరాట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట

02




# అనంత జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఏడుగురు మృతి

- వారంతా కూలీలే..
- కూలీ కోసం వచ్చి తనువు చాలించిన వైనం
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పలువురు



**గార్లదిన్నె, అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జిల్లాలోని గార్లదిన్నె మండలంలోని తలగాసపల్లి వద్ద ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో ఏడు మంది మృత్యువాత పాడిన సంఘటన శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. జిల్లాలోని సింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలంలోని ఎల్లుట్ల గ్రామానికి చెందిన ఏడు మంది మృతి చెందారు. మృతి చెందిన వారిలో బాల పెద్దయ్య అలియాస్ తాతయ్య (55), చిన్న నాగమ్మ (48) వీరిద్దరూ ప్రమాదం జరిగిన చోటే మృతి చెందగా, నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఐదు మంది మృతి చెందారు. వారిలో రామాంజనమ్మ (48), పెద్ద నాగమ్మ (60), కొండమ్మ, జయరాముడు, చిన్న నాగన్నలు మృతి చెందారు. ఈ ప్రమాదంలో ఈశ్వరయ్య, గంగాధర్, రామాంజి నమ్మ, పెద్దలమ్మ, లక్ష్మీదేవి, లతోపాటు ఆటో డ్రైవర్ నీలకంఠకు గాయాలయ్యాయి. ఎల్లుట్ల గ్రామానికి చెందిన వీరు గ్రామానికి చెందిన బాల పెద్దయ్య గార్లదిన్నె సమీపంలో అరటి తోటను కౌలుకు తీసుకొని సాగు చేసుకుంటున్నాడు. ఇందులో భాగంగా శనివారం

మిగతా 03

## అక్రమ మద్యం స్వాధీనం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పి గ్రామశివార్లలో అక్రమగా తరలిస్తూన్న కర్నాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు. మండల కేంద్రం నుండి వెంకటంపల్లికి వెళ్లే రోడ్డు సమీపంలో మందలపల్లి బోయ గంగాధరను అరెస్ట్ చేసి, ఆతని నుండి రూ.10,800 లు విలువ గల 270 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లు మరియు వాటి రవాణాకు ఉపయోగించిన మోటార్ సైకల్ ను స్వాదీనం చేసుకొన్నట్లు ఆయన తెలిపారు.

## డిస్టిక్ పంచాయతీ ఆఫీసర్‌కి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచులు సెక్రటరీలు



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలోని నూతనం గా డిస్టిక్ పంచాయతీ ఆఫీసర్గా బాధ్యతలు చేపట్టిన నాగరాజు నాయుడును కలిసిన ఎల్లనూరు సర్పంచ్, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పంటల బీమాపై రైతుల్లో విస్తృత అవగాహన పెంచాలి

### - జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రబీలో సాగైనా పంటలకు బీమా ప్రీమియం చెల్లింపు పై రైతుల్లో విస్తృత అవగాహన పెంచాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ తెలిపారు. పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో శనివారం ఉరవకొండ డివిజన్ ఏడిఏ పద్మజ ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది తో పాటు ఎంపీఈవోలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ పప్పు శనగ పంటకు ఎకరాకు రూ 450 ప్రీమియం 2024 డిసెంబర్ 15 లోపు చెల్లించాలని వ్యవసాయ సిబ్బందికి సూచించారు. రైతులకు అందుబాటులో ఉంటూ పంటల బీమా పై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరువ చేయాలని సిబ్బందికి సూచించారు. పిఎం కిసాన్ పై సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. పీఎం కిసాన్ నగదు అందని రైతులకు వాటి సమస్యలు, పరిష్కార మార్గాలను రైతులకు వివరించాలని ఆమె తెలిపారు. అంతకుమునుకు జిల్లా వనరుల కేంద్రం పిడి మద్దిలేటి, ఏ డి ఏ శైలజ, ఏవో శ్రీనివాసులు పంటల్లో చీడపీడలు, వాటి నివారణ పట్ల అనుసరించాల్సిన చర్యలను వివరించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, పూర్తి వివరాలను సేకరించి రబీ పంటల వివరాలను ఈ పంటలో నమోదు చేయాలని టెక్నికల్ ఏవో లు రాకేష్ నాయక్, వెంకట్ కుమార్ వ్యవసాయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ డివిజన్ మండల వ్యవసాయ అధికారులు శుభకర్, మధుకర్, పెన్నయ్య, స్వాతి, ఏఈఓలు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న వారిపై పోలీసుల దాడులు

### 6మంది అరెస్టు... రూ.59,350లు నగదు సీజ్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆంథోని స్ట్రీట్, కూరగాయల మార్కెట్ దగ్గర గుంతకల్లుకు చెందిన ఆరు మంది వ్యక్తులు పేకాటాడుతున్నారన్న సమాచారం మేరకు వన్ టౌన్ సీఐ మనోహర్ వారిపై దాడులు నిర్వహించి 6మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి నగదు రూ.59,350లను సీజ్ చేయడమైనది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గుంతకల్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా పేకాట మట్కా, బెట్టింగ్ జూద వ్యవహారాలలో పాల్గొన్నట్లు అయితే అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొనబడునని, పేకాట, మట్కా మరియు బెట్టింగ్ గురించి ఎవరైనా సమాచారం ఇచ్చినట్లు అయితే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు.

## డీలర్ అసోసియేషన్ నూతన చైర్మన్‌గా ఎంఎం హళ్లి, డీలర్ పూజారి రాజు

**కూడేరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం నందు శనివారం డీలర్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం డీలర్లు అంతా కార్యవర్గ సమావేశం (అసోసియేషన్) ను ఏర్పాటు చేసుకున్నారు. మండల వ్యాప్తంగా ఉన్నటువంటి నూతన డీలర్లు వారికి ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికై 31 మంది సభ్యులతో కూడిన నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో 31 మంది డీలర్లులో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సెక్రెటరీగా ముగ్గురు సభ్యులతో కూడిన అసోసియేషన్ ఏర్పాటు అయింది. ఈ సమావేశంలో అసోసియేషన్ చైర్మన్‌గా ఏంఏం హళ్లి కి చెందిన (ప్రస్తుత డీలర్) తెలుగుదేశం పార్టీ నాయకులు బోయ పూజారి రాజు ను ఎన్నుకున్నారు. అసోసియేషన్ వైస్ చైర్మన్, డీలర్ చంద్రన్న ను ఎన్నుకోవడం జరిగింది. అలాగే జయపురం ప్రస్తుత డీలరు తెదేపా నాయకులు గుజ్జుల నాగభూషణను సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఏంఏంహళ్లి నూతన డీలర్ బోయ పూజారి



రాజు మాట్లాడుతూ డీలర్లు వృత్తిలో ప్రతి ఒక్క డీలరు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాల్సి ఉంటుందని, ప్రజల అందరితోనూ కలుపుగోలుగా పని చేయాల్సి ఉంటుందని, అదేవిధంగా ప్రస్తుతం డీలర్ల వృత్తిలో ఏ సమస్యలు ఉన్నా వెంటనే డీలర్లు అంతా సమూహంగా కలిసి స్వచ్ఛందంగా ముందుకు వెళ్ళి డీలర్ యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సి ఉంటుందని డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు బోయ పూజారి రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, ప్రసాద్, రామలింగ, ఎర్రి స్వామి, సి.ఆంజనేయులు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఆ వైద్య విద్యార్థులు.. దొడ్డి దారి దొంగలు!

▸▸ మొదటి పేజీ తరువాయి

పట్టారని తెలిసింది. ఇలా అత్యంత అవినీతి జరిగిన వాటిలో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి ప్రకాశం జిల్లా టంగుటూరు, కందుకూరు, లింగసముద్రం, దర్శి, కొత్తపట్నం, పొదిలి తదితర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఇలా స్టాండ్‌బై కింద ఆట ఆడినట్లుగా ఉచిత ఎంబిబిఎస్ సీట్లను పొందినట్లు తెలిసింది. ఆ వివరాలను అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా పాఠకులకు ఉన్నతంగా ఉన్నత అధికారులకు తెలిసేలా 'మేజర్ న్యూస్' మరో కథనంలో వివరించే ప్రయత్నం చేస్తుంది.

## రైతులకు మేలు చేసేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది

▸▸ మొదటి పేజీ తరువాయి

మార్కెట్లో ఎకరాకు 30 నుండి 33 లక్షల వరకు ఉందని, అదేవిధంగా ఇవ్వాలని కోరుచున్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతులకు మేలు చేసే విధంగా పనిచేస్తున్నదని , అందులో భాగంగా అధికారులు కూడా పనిచేస్తారని తెలిపారు. అదేవిధంగా బెలుగుప్ప మండలం నర్సాపురం గ్రామ పరిధిలో గడిచిన ఒక సంవత్సర కాలంలో భూమి క్రయ, విక్రయాలపై పునఃపరిశీలన చేసి నివేదికలు ఇవ్వాలన్నారు. బెలుగుప్ప మండలం నర్సాపురం గ్రామ క్రయవిక్రయాల నివేదికలు తయారుచేసి ఇవ్వాలని జిల్లా రిజిస్టర్ అధికారిని ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ వాల్యుయేషన్ కంటే ఎక్కువగా రిజిస్టర్ చేసుకున్నటువంటి ఆధారాలతో కూడిన నివేదికలు సమర్పించాలని, గడిచిన సంవత్సర కాలంలో క్రయవిక్రయాలు నర్సాపురం గ్రామ పరిధిలో జరుపుకుండా ఉంటే సమీప చుట్టుపక్కల గ్రామాలలో క్రయవిక్రయాలు జరిపిన నివేదికలైనా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి గ్రామస్థాయిలో వీఆర్వో, తహసీల్దార్, మండల సబ్ రిజిస్టర్ క్రయ విక్రయాలపై ఆరా తీసి, పరిశీలించి నివేదికలను జిల్లా రిజిస్టర్ కార్యాలయానికి పంపించాలని, జిల్లా రిజిస్టర్ ఆ నివేదికలను డి.ఎల్.ఎన్.సికి నివేదిక సమర్పించడం జరుగుతుందని, వారు సమర్పించిన నివేదికను డి.ఎల్.ఎన్.సి సమావేశంలో ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు వాటిని ఆమోదం ఆమోదించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత్ బాబు, రైల్వే శాఖ ఈఈ జగదీష్ సాయి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహా రావు, తహసీల్దార్ లు, రైతులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వేడుకగా కల్లం బండ ఆంజనేయ స్వామి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్న న్యూస్ :** మండల పరిధిలోని చిన్న ముష్టూర్ వద్ద ఉన్న కల్లం బండ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారి పల్లకి సేవ భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. కార్తీక శనివారం పురస్కరించుకొని ఆలయ అర్చకులు ఉదయాన్నే ఆంజనేయ స్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని వారి మొక్కలు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం కర్ణాటక రాష్ట్రం బళ్ళారి పట్టణానికి చెందిన భక్తులు యావన్మంది భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాయంత్రం ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తిని పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి పల్లకిలో కొలువు దీర్చారు. అనంతరం ఉత్సవ మూర్తిని గ్రామం వరకు ఊరేగించి తిరిగి ఆలయానికి చేర్చారు. ఆంజనేయ స్వామి పల్లకి సేవకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చే స్వామి ఆశీర్వచనం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సహజ వాయువు పైప్ లైన్ ధ్వంసం చేస్తే చర్యలు...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా హిందూపూర్ హౌసింగ్ బోర్డ్ కాలనీకి సమీపంలో, సాయిబాబా మందిరం వెనుక వైపు, ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ ద్వారా వేయబడిన సహజ వాయువు పైపైన్ ఇటీవల డ్రైనేజీ పైప్లాన్ ను అమర్చడానికి ప్రయత్నిస్తున్న ఇంటి యజమాని నిర్వహించిన తవ్వకాల కారణంగా పాడు చేయబడింది. ప్రస్తుత చట్టాల ప్రకారం, ఐపీసీ సెక్షన్ 285 మరియు 336 కింద ఈ తరహా అనధికార నష్టాలకు 3 సంవత్సరాల జైలు శిక్ష, 25 కోట్ల వరకు జరిమానా విధించబడుతుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. హిందూపూర్ మునిసిపాలిటీ, శ్రీ సత్యసాయి జిల్లా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్కు అధీకృత సంస్థ అయిన ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ 32 ఎం ఎం డెన్సిటీ పాలిథిలిన్ సహజ వాయువు పైప్లాన్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయి. పైప్లాన్లో జరిగిన నష్టాన్ని కంపెనీ త్వరగా పునరుద్ధరించింది. ఈ ప్రాంతంలో గ్యాస్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరించేలా చూసింది. ప్రభుత్వ చట్టం ప్రకారం, తృతీయ పక్షం తవ్వకం పనులను ప్రారంభించాలనుకుంటే, వారు డయల్ బిఫోర్ యు డిగ్ కాంటాక్ట్ నంబర్ 1800 2022 999 ద్వారా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లేదా సిటీ మున్సిపల్ అధికారులకు తెలియజేయాలని కోరారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ

▸▸ మొదటి పేజీ తరువాయి

పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి పల్లకిపై కొలువు దీర్చారు. శ్రీవారికి ప్రత్యేక పూజలు జరిపి, సతీ సమేత స్వామి వారిని భాజా భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. తదుపరి నరసింహ స్వామికి ప్రాకారోత్సవం నిర్వహించి ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం స్వామి ముఖమండపంలో కొలువు తీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన పిడి

### కూలీలను పెంచండి... రూ.300వేతనం తగ్గకుండా చూడండి - ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష శనివారం తనిఖీ చేశారు. గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో మరియు ఏపీవోతో కలిసి ప్రాజెక్ట్ డైరెక్టర్ పనులను పరిశీలించడం జరిగింది. ఈ ఫీల్డ్ లో కూలీలతో మాట్లాడుతూ కూలీలు బాగా పనిచేయాలని మరియు కూలీలు సంఖ్య పెరగాలని, వేతనం కూడా రూ.300లు తగ్గకుండా పని చేయాలని తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం నందు ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడుతూ కూలీలు పెంచడం మరియు క్యాడ్డిల్ షెడ్ వర్క్స నను తొందరగా పూర్తి చేయాలని మరియు కమ్యూనిటీ సోప్ బిట్స్ తొందరగా కంప్లీట్ చేయాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష మరియు ఏపీడి శైలజ, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏపీవో సూర్య ప్రకాష్, మురళీకృష్ణ, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బి. మల్లికార్జున మరియు ఉపాధ్యక్షుడుపెద్దతిప్పయ్య తదితరులు పాల్గొనడం జరిగినది.

## అనంత జిల్లాలో
# ఘోర రోడ్డు ప్రమాదం

▸▸ మొదటి పేజీ తరువాయి



తన పొలంలో మందు చల్లేందుకు కూలీలు అవసరం కావడంతో గ్రామానికి చెందిన మొత్తం 13 మందితో ఆటోలో గార్లదిన్నె సమీపంలోని తమ తోటకు వెళ్లారు. కూలీ పనులు ముగించుకొని తిరిగి గ్రామానికి అత్యంత సంతోషంగా వెళ్లేందుకు వారు గ్రామం నుంచి బయలుదేరారు. గార్లదిన్నె సమీపంలోని తలగాసిపల్లి వద్ద ఆర్టీసీ బస్సు వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని హుటాహుటిన 108, నేషనల్ హైవే అథారిటీ వారి అంబులెన్స్, బొలెరో వాహనాల ద్వారా అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### మృతుల కుటుంబాలకు న్యాయం చేయండి

ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొన్న సంఘటనలో మృత్యువాత పడిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని గ్రామానికి చెందిన వారు జిల్లా కలెక్టర్ తో పాటు అనంతపురం ఎంపీ లను కోరారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.

## తలగాసిపల్లి సమీపంలోని రోడ్డు ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

### రోడ్డు ప్రమాదం కారణాలపై ఆరా... నిశితంగా పరిశీలన



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : గార్లదిన్నె మండలం తలగాసిపల్లి గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై ఈరోజు జరిగిన రోడ్డు ప్రమాద ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పరిశీలించారు. ఈ ప్రమాద ఘటనలో మొత్తం నలుగురు చనిపోయారు. కూలి పనుల కోసం వెళ్లి తిరుగు ప్రయాణంలో కూలీలతో వెళ్తున్న ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ దిగ్భ్రాం తి వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే హుటాహుటిన ఘటనా స్థలానికి ఎస్పీ చేరుకొని అక్కడ ఘటన జరిగిన తీరును మరియు అందుకు కారణాలను నిశితంగా పరిశీలించారు. జిల్లా ఎస్పీతో పాటు అనంతపురం రూరల్ డి.ఎస్.పి టి.వెంకటేశులు మరియు ఇతర పోలీసు అధికారులు వెళ్లారు.

## బస్సు ఆటో ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : గార్లదిన్నె మండలం తలగాసిపల్లి వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మవరం ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు హైదరాబాద్ కు వెళ్తుండగా కూలీలతో ప్రయాణిస్తున్న ఆటోను ఢీకొన్న విషయం తెలుసుకున్న చైర్మన్ పూల నాగరాజు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు చైర్మన్ పూల నాగరాజు సూచించారు.

## ఆత్మహత్యకు ప్రయత్నించిన యువకుడిని కాపాడిన పోలీసులు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని జీసస్ నగర్ లో సింహాద్రి అని యువకుడు ఆత్మహత్యయత్నానికి యత్నిస్తుండగా టూ టౌన్ పోలీసులు అప్రమత్తమై యువకుడిని కాపాడిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఢిల్లీలో డిగ్రీ పూర్తి చేసిన అతను ఉన్నత చదువులు చదివేందుకు తమ తల్లిదండ్రులను ఐదు లక్షలు అడిగాడు. వాటిని అందించేందుకు వారు ఆలస్యం చేసిన, తమ సమీప బంధువుకు చెందిన కుటుంబ సభ్యులు ఇంటికి వచ్చినందుకు వారు రావడం అతనికి ఇష్టం లేకపోవడంతో ఈ నేపథ్యంలో తీవ్ర మనస్థాపానికి గురై తన ఇంట్లో ఉన్న రూములో తనను తాను బంధించు కున్నాడు. అదేవిధంగా తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నట్లు వెల్లడించాడు. దీంతో అప్రమత్తమైన టూటౌన్ సిఐ రుషింద్రబాబు, కానిస్టేబుల్ ఆదిశేషయ్య, రాము సంఘటన స్థలానికి చేరుకొని యువకుడిని కాపాడారు. ఈ సందర్భంగా వారిని జిల్లా ఎస్పీ జగదీష్, టూ టౌన్ సీఐ శ్రీకాంత్ ప్రత్యేకంగా అభినందించారు.

## అసంక్రమిత వ్యాధులను గుర్తించేందుకు పకడ్బందీ సర్వే



ఉరవకొండ, మేజర్ న్యూస్ : అసంక్రమిత వ్యాధులను గుర్తించి బాధితులకు సరియైన చికిత్స అందించేందుకు గ్రామస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు ఆరోగ్య విస్తరణ అధికారి డి గోవిందు తెలిపారు. మండలంలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెలుగొండ గ్రామంలో శనివారం వైద్యాధికారి డాక్టర్ అనికేత ఆధ్వర్యంలో గ్రామస్తులకు అసంక్రమిత వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఆరోగ్య విస్తరణ అధికారి గోవిందు మాట్లాడుతూ 18 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరికి ఆరోగ్యపరీక్షలు జరిపి బాధితులను గుర్తిస్తామన్నారు. బిపి, షుగర్, క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్ లాంటి అసంక్రమిత వ్యాధులు గుర్తించేందుకు రక్త పరీక్షతో పాటు ఎత్తు, బరువు పరిశీలిస్తామని తెలిపారు. దీంతో వ్యాధులను గుర్తించి బాధితులకు చికిత్స అందించే అవకాశం ఉందని చెప్పారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి జ్యోతి, ఏఎన్ఎం నాగేశ్వరి, ఆరోగ్య కార్యకర్త నాగరాజు ( మేల్ ) ఆశా కార్యకర్త వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## బసాపురం ఆంజనేయ స్వామికి ఆకు పూజలు



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రంలోని శ్రీ బసాపురం ఆంజనేయ స్వామికి శనివారం అరవకూరు గ్రామానికి చెందిన అంకాల సంగమేష్ పుష్పవతి, శనివారం ఆకు పూజలు నిర్వహించారు. అక్కడికి వచ్చిన భక్తులకు శనివారం రాత్రి కడదరగుంట గ్రామానికి చెందిన సునీల్ కుమార్, జ్యోత్స్న దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నదానం కోటిగోవుల దాన ఫలితం అని తెలిపారు.

## మండలంలోని పలు గ్రామాలను పర్యవేక్షించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి



కూడేరు, మేజర్ న్యూస్ : కూడేరు మండల కేంద్రం మండల పరిధిలోని జల్లిపల్లి, కూడేరు, మరియు ఉరవకొండలోని పలు గ్రామాలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆనందరావు, మరియు డిప్యూటీ తహశీల్దార్ సూరి ప్రకాష్ యాదవ్ తో కలిసి మండలంలోని పలు గ్రామాలను శనివారం రోజున పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయిలోని ఓటర్ల జాబితాలోని ఓటర్ ఐడి కార్డ్, ఓటర్లలో పేరు తప్పులు, సవరణ, ఓటర్ల జాబితాలో చిరునామా లాంటి చిన్న చిన్న పొరపాట్లు ఉన్న ఓటర్ల సవరణ, ఓటర్ల నమోదు తదితర అంశాలపై స్థానిక బిఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల జాబితాలోని తప్పుడు సవరణను బిఎల్వోలు దగ్గర ఉండి నమోదు చేయించే కార్యక్రమాన్ని చేపట్టాలని బిఎల్వోలకు సూచించారు. అలాగే కూడేరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆధార్ సెంటర్ పరిశీలించారు. ఆధార్ సెంటర్ యొక్క పనితీరును డిజిటల్ ఆపరేటర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సూర్య ప్రకాష్ యాదవ్, వీఆర్వో లక్ష్మన్న, కంప్యూటర్ ఆపరేటర్ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..

రొళ్ల మేజర్‌న్యూస్: మండలంలోని33/11 కె.వి రొళ్ల సబ్ స్టేషన్ పరిధిలో గల రొళ్ల,వట్టేబెట్ట,ఉలి కుంట,గుడ్డగుర్కి,రత్నగిరి, కాకి,దొడ్డేరి,తదితర పంచాయతీలలో విద్యుత్ వినియోగదారులకు తెలియజేయడమేమనగా 24.11.2024 వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం4 గంటల వరకు33/11కె.వి రొళ్ల సబ్ స్టేషన్ నందు అత్యవసర మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా ఆపివేయబడును కావున పైన పేర్కొన్న పంచాయతీలలో ప్రజలు విద్యుత్ సంస్థతో సహకరించాలని రొళ్ల మండలం ఏఈ,పి. నిజాముద్దీన్,విషయాన్ని తెలియజేశారు.

## ఆర్ట్స్ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ గా పద్మశ్రీ..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నూతన ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా జియాలజీ విభాగానికి చెందిన పి. పద్మశ్రీ ని నియమిస్తూ కళాశాల విద్యాశాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత ప్రిన్సిపల్ ఏసీ దివాకర్ రెడ్డి పూర్వ ప్రభుత్వ కళాశాల జమ్మలమడుగుకు పంపుతూ ఉత్తర్వులు ఇచ్చారు. ఇంతవరకు దివాకర్ రెడ్డి ఆన్ డ్యూటీ పై ఉన్నారు. గత 30 సంవత్సరాలుగా పద్మశ్రీ జియాలజీ అధ్యాపకులుగా పనిచేస్తూ ఎందరో విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దారు. బోధనకే పరిమితం కాకుండా కళాశాల అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషించారు. వైస్ ప్రిన్సిపల్ గా కూడా సేవలందించారు. నూతనంగా నియమితులైన పద్మశ్రీ గురువారం సాయంత్రం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శశాంక్ మౌళి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## ఆశ్రమం విద్యార్థులకు నిత్యవసర వస్తువులు పంపిణీ..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో స్థానిక కోవూరు నగర్ లోని ఎయిమ్ ఫర్ సేవ బాలుర ఆశ్రమానికి ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి నిత్యవసర వస్తువులు అందించారు. ట్రస్ట్ సభ్యులు మా అన్నయ్య ప్రవాస భారతీయులు శ్రీనివాసులు ఆయన సతీమణి ధనలక్ష్మి వారి కుమారుడు వికాస్ పుట్టినరోజును పురస్కరించుకొని ఆశ్రమంలో ఉన్న విద్యార్థులకు 18 రకాల నిత్యవసర వస్తువులు, బియ్యం ప్యాకెట్లు అందజేశారు. అలాగే ఆశ్రమం నిర్వాహకులు చక్రపాణి సమక్షంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన శ్రీనివాస్ కి మరి వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్య సిరిసంపదల సమస్త శుభాలు చేకూరాలని అలాగే ట్రస్ట్ తరఫున వికాస్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశామన్నారు. ఇక్కడ 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఉన్నారు. కార్యక్రమంలో స్వామి సత్యాత్మానంద, సౌదామణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్పలో సత్యసాయి భజన మందిరంలో ఘనంగా 99వ సత్యసాయి జన్మదిన వేడుకలు

### 99మంది మహిళలకు 99చీరలు పంపిణీ

### నారాయణ సేవ నిర్వహించిన సాయి భక్తులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా కరువు కాటకాలతో తల్లి డిల్లి పోతున్న రోజుల్లో వర్షాలు లేక పంటలు పండక తాగడానికి గుక్కెడు నీళ్లు లేక కరువు కాటకాలతో తల్లడిల్లిపోతున్న ప్రాంత ప్రజల దాహార్తి ని తీర్చిన జల ప్రదాత, ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించిన విద్యాదాత దేశంలోని పలు రాష్ట్రాల ప్రజలకు ఉచితంగా ఉన్నత వైద్యం అందించిన వైద్య నారాయణుడు, అద్వైతం, మతం, ధర్మం సమాజం, ఆధ్యాత్మికం, నీతిబోధ, మత సామరస్యం, సకల ప్రాణాల పట్ల ప్రేమ అహింస, ఆయన మార్గాలని,ఆయన సేవా కార్యక్రమాలను ప్రపంచవ్యాప్తంగా 130 దేశాల్లో 1200 సత్యసాయి కేంద్రాలలో ఉన్నాయి. అంతేగాక ప్రపంచవ్యాప్తంగా పది కోట్ల మంది భక్తులు ఆరాధిస్తున్న వ్యక్తి ,కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ భగవాన్ సత్యసాయిబాబా 99వ జన్మదిన వేడుకలు బెలుగుప్ప సత్యసాయి భజన మందిరము లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం సత్యసాయి చిత్రపటానికి పుష్పాలంకరణ, అభిషేకాలు నిర్వహించి సోడోపచార పూజలు నిర్వహించడం జరిగింది. వచ్చిన భక్తులు స్వామి వారి పూజలు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు, అనంతరం 99మంది మహిళలకు 99 చీరలను ఉచితంగా పంపిణీ చేశారు. నారాయణ సేవ కార్యక్రమాల భాగంగా భక్తులకు ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం సత్యసాయి భజన మందిరంలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాటిల్ శ్రీనివాస్ రెడ్డి, దొణతిమ్మ రాయుడు, బంగారు మల్లికార్జున, హరి, సాయిరాం, కాశీనాథ్, జగదీష్, హేమంత్ కుమార్, ప్రకాష్ రెడ్డి శైలమ్మ, పూర్ణిమ, భువనేశ్వరి, త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ని కలిసిన అహుడ చైర్మన్ టి.సి.వరుణ్..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపు రము – హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా నియమితులైన జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టీ.సీ.వరుణ్ అనంతపురము జిల్లా ఎస్పీ పి.జగదీష్ ని కలిశారు. శనివారము జిల్లా పోలీస్ కార్యాలయం లోని ఎస్పీ ఛాంబర్ లో జిల్లా ఎస్పీ పి.జగదీష్ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అహుడ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా టీ.సీ.వరుణ్ కి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఇండ్ల కిరణ్ కుమార్, నాయకులు శ్రీకృష్ణ చైతన్య పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లికార్జున స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే దగ్గుపాటి

### కార్తీక మాసం సందర్భంగా స్వామి వారి దర్శనం

### రాష్ట్రం, అర్బన్ నియోజకవర్గం బాగుండాలని పూజలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శ్రీశైల భ్రమరాంబికా దేవి, మల్లికార్జున వారిని దర్శించుకున్నారు. కార్తీక మాసం నేపథ్యంలో ఆయన తన సన్నిహితులతో కలసి శ్రీశైల క్షేత్రానికి వెళ్లారు. ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే దగ్గుపాటికి అధికారులు స్వాగతం పలికారు. మల్లికార్జున స్వామిని, భ్రమరాంబికా దేవిని దర్శించుకున్నారు. ఆలయంలోనే చాలా సేపు గడిపారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రాలతో ఎమ్మెల్యేకి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మరింత పురోభివృద్ధి సాధించాలని, అర్బన్ నియోజకవర్గ ప్రజలకు అంతా మంచి జరగాలని పూజలు చేసినట్టు వివరించారు. కార్తీక మాసంలో పరమ శివున్ని దర్శించుకోవడం ఒక ప్రత్యేక అనుభూతినిచ్చిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.







# శ్రీ సత్యసాయి సేవలు ఆదర్శనీయం

### రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

**పుట్టపర్తి.మేజర్ న్యూస్:** ప్రపంచ మానవాళికి శ్రీ సత్యసాయి ట్రస్టు ద్వారా అందుతున్న సేవలు ఆదర్శనీయమని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి లోని ప్రశాంతి నిలయము నందు శ్రీ సత్యసాయి బాబా 99 జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా గవర్నర్ పాల్గొన్నారు. సాయి కుల్వంత్ సభ మందిరంలోని సత్యసాయి మహా సమాధి వద్ద రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ బాబా చేపట్టిన సేవలు ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. మానవసేవే మాధవ సేవ అని బోధించిన సత్యసాయి సేవలు అందరికీ ఆదర్శనీయమన్నారు. భారతదేశం బహుళ విశ్వాసాల, గొప్ప సాంస్కృతిక సంప్రదాయాన్ని కలిగి ఉందని, మానవాళిని సన్మార్గంలో నడిపించిన ఎందరో ఋషులు, మునులు, సూఫీలు, ఆచార్యులు, సాధువులు ఇక్కడ ఉన్నారన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తూ, లక్షలాది మందిని సేవా మార్గంలోకి చైతన్యపరుస్తూ ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపిన ఒక మహోన్న తుడన్నారు. సత్యసాయి బాబా ఆధ్యాత్మికతను ప్రజా సంక్షేమం వైపు మళ్లించలేదని, ఏ కొత్త మతాన్ని బోధించలేదని కానీ మతాల శాంతి మరియు సామరస్యాన్ని ప్రోత్సహించాడన్నారు. ఈరోజు శ్రీ సత్యసాయి ప్రేమథారు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో 10 లక్షల మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం మానవాళి ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు వాతావరణ మార్పు అని, బాధ్యతాయుతమైన సంస్థగా శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మరియు శ్రీ సత్యసాయి సేవా ఆర్గనైజేషన్, "శ్రీ సత్యసాయి ప్రేమ తరు" పేరుతో చెట్ల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఇది సాయి భక్తులందరూ 10 మిలియన్లకు పైగా చెట్లను నాటడానికి మరియు పెంచడానికి కట్టుబడి ఉన్నారన్నారు. రెండు సంవత్సరాలలోఈ కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటున్నానని, రాష్ట్రంలోని సుమారు 44,000 పాఠశాలల్లో చదువుతున్న 33 లక్షల మంది విద్యార్థులకు పోషకాహారం సమృద్ధిగా ఉండే రాగి మాల్ట్ను అందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం (డొక్కా సీతమ్మ మధ్యాన్న బడి భోజనం) కార్యక్రమంలో ట్రస్ట్ భాగస్వామ్యం గురించి కూడా ఇక్కడ నేను తప్పనిసరిగా ప్రస్తావించాలన్నారు. శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ చేపట్టిన విద్య, ఆరోగ్య సంరక్షణ, సురక్షితమైన తాగునీటిని అందించడం మరియు ఇతర ఉచిత సేవల రంగాలలో సేవా కార్యక్రమాలు, ప్రపంచవ్యాప్తంగా మానవాళిపై గొప్ప ప్రభావాన్ని చూపుతున్నాయన్నారు. సాంఘిక సంరక్షణ రంగంలో బాబా తన దూరదృష్టితో ఆంధ్రప్రదేశ్ తెలంగాణలోని కరువు పీడిత ప్రాంతాలలో ఏడాది పొడవునా వేలాది గ్రామాలకు ఉచిత తాగునీరు అందిస్తున్నారన్నారు. తమిళనాడు రాష్ట్రంలో ట్రస్ట్ ద్వారా తెలుగు గంగ కాలువ ఆధునికీకరణ రూ. 250 కోట్లతో చెన్నై నగరానికి తాగునీరు అందేలా చేసిందన్నారు. ఒడిశా రాష్ట్రంలో వరద బాధిత కుటుంబాల పునరావాసం కోసం 1000 గృహాలను నిర్మించిందన్నారు. శ్రీ సత్యసాయి విద్యాసంస్థల ఆవరణంలో మిత్ర సోలార్ పవర్ ప్రాజెక్ట్' 6100 కెడబ్ల్యు సోలార్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, శ్రీ సత్యసాయి అనుబంధ సంస్థల యొక్క విద్యుత్ అవసరాలను ఇది తీరుస్తోందన్నారు. బాబా స్థాపించిన శ్రీ సత్యసాయి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ 120 దేశాలకు విస్తరించిందన్నారు. "శ్రీ సత్యసాయి జిల్లా" పేరుతో కొత్త జిల్లా ఏర్పాటు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా యొక్క గొప్ప కృషికి స్పష్టమైన గుర్తింపు లభించిందన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు ఏడాది పొడవునా జరిగేలా ఇక్కడ ప్రారంభం కావడం మన జీవితంలో ఒక అరుదైన సందర్భం అన్నారు. నవంబర్ 2025 వరకు జరిగే గొప్ప ఉత్సవాలు విజయవంతం కావాలని బాబా భక్తులందరితో నేను ప్రార్థిస్తున్నానన్నారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ 1990 చివరిలో శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులు కోరుతూ ప్రశాంతి నిలయానికి వచ్చిన ఏకైక పర్యటనను గుర్తు చేసుకున్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రక్కనే ఉన్న ధర్మవరం నియోజకవర్గ ప్రతినిధిగా ఉండడం తన అదృష్టం అన్నారు. అంతకుమునుపు గవర్నర్ సత్య సాయి ట్రస్ట్ సభ్యుల తో కలిసి శ్రీ సత్య సాయి ట్రస్ట్ వార్షిక నివేదికను మహాసమాధి వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో సత్యసాయి ట్రస్టు సభ్యులునాగానంద్, శ్రీ సత్యసాయి సేవా సంస్థల అంతర్జాతీయ అధ్యక్షులు నిమిష్ పాండే, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి, పుట్టపర్తి మడకశిర ఎమ్మెల్యేలు పల్లె సింధూర, ఎమ్మెస్ రాజు తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన

# బాధితుల కుటుంబాలను ఆదుకుంటాం

### ప్రమాద విషయాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్లాం

- ప్రమాదంలో చనిపోయిన ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షల పరిహారం
- గాయపడిన బాధితులకు మెరుగైన చికిత్స అందిస్తాం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,
- బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు
- అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ







**అనంతపురం మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో శనివారం సాయంత్రం గార్లదిన్నె మండలం తలగాసిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై బస్సు – ఆటో ఢీకొన్న ప్రమాద ఘటనలో మృతి చెందిన, గాయపడి చికిత్స పొందుతున్న బాధితుల కుటుంబ సభ్యులను అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా ఎస్పీ జగదీష్, తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ గార్లదిన్నె మండలం తలగాసిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై అనంతపురం నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఒక లారీని తప్పుదారిలో ఓవర్టేక్ చేస్తూ స్పీడ్ బ్రేకర్లు ఉన్నా సరే నెమ్మదిగా వెళ్లకుండా ముందుకు వెళ్లడం వల్ల ఎదురు నుంచి వస్తున్న అపె ఆటో.. అందులో 13 మంది ప్రయాణికులు, డ్రైవర్ తో పాటు టర్న్ తీసుకోవడంలో వారికి బస్సు కనిపించకపోవడం వల్ల దురదృష్టకరమైన ఒక ప్రమాదం జరిగిందన్నారు. బస్సు – ఆటో ఢీకొన్న ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు చనిపోగా, మిగిలిన వారిని ఆసుపత్రికి వెంటనే తరలించడం జరిగిందన్నారు. ప్రమాదంలో ఎక్కువ గాయపడిన వారు ప్రభుత్వ ఆసుపత్రిలో మరో ముగ్గురు చనిపోయారని, ప్రమాదంలో మొత్తం ఏడుగురు చనిపోయారని, మరొకరికి సీరియస్ గా ఉంటే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎంపీ, తాను జిల్లా ఎస్పీ పరామర్శించడం జరిగిందని, సీరియస్ గా ఉన్న వ్యక్తిని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నగరంలోని కిమ్స్ సవేరా ఆసుపత్రికి పంపించడం జరిగిందని తెలిపారు. మృతి చెందిన బాధితుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడం జరిగిందని, ప్రమాదం విషయమై రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారికి తెలియజేయడం జరిగిందని, వెంటనే ప్రమాదంలో చనిపోయిన ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం నుంచి పరిహారం ప్రకటించడం జరిగిందన్నా రు. ప్రమాదంలో మృతిచెందిన, గాయపడిన వారి కుటుంబ సభ్యుల వివరాలు అన్ని సేకరిస్తున్నామన్నారు. ప్రస్తుతానికి ప్రమాదంలో గాయపడిన వారికి మంచి చికిత్స అందించడం పై దృష్టి పెట్టడం దృష్టి పెట్టడం జరిగిందని, సీరియస్ గా ఉన్న ఒకరిని ఎంతో కష్టపడి మంచి ప్రయత్నం చేసి అతనిని కాపాడడం, మిగిలిన నలుగురికి చిన్నపాటి దెబ్బలు తగలడంతో వారికి జిజిహెచ్ లోనే చికిత్స జరుగుతుందన్నారు. బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడడం జరిగిందని, వారు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించాలని కోరడం జరిగిందని, గాయపడిన మంచి చికిత్స అందించాలని కోరారని, ఖచ్చితంగా బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ విషయమై జాయింట్ ఇన్స్పెక్షన్ కూడా జిల్లా ఎస్పీ డిటిసి, పోలీస్, రవాణా, రెవిన్యూ అధికారులతో పూర్తి చేశారని, వచ్చే వారంలో జరిగే రోడ్డు భద్రత సమావేశంలో ప్రతి బ్లాక్ స్పాట్ ని కూలంకుషంగా సమీక్ష చేసి అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ సందర్భంగా ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గార్లదిన్నె మండలం తలగాసిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై బస్సు – ఆటో ఢీకొన్న జరిగిన ప్రమాదం చాలా దురదృష్టకరమన్నారు. ఈ ప్రమాదంలో ఏడు మంది మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఎల్లుట్ల నుంచి వచ్చి కూలీనాలి పని చేసుకుంటున్న వారు చనిపోవడం విచారకరమని, ప్రమాదం లో గాయపడిన వారికి ఉత్తమ చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నుంచి మెరుగైన చికిత్స అందించేందుకు నగరంలోని కిమ్స్ సవేరా ఆసుపత్రికి బాధితులను తరలించేందుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఖచ్చితంగా గాయపడిన వారికి మంచి వైద్యం అందించి వారిని కాపాడుకునే విధంగా చూస్తున్నామన్నారు. ప్రమాదం విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, సీఎం ఈ ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయలు చొప్పున పరిహారం ప్రకటించడం జరిగిందన్నారు. అందరికీ న్యాయం చేసేందుకు, బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. బాధితుల కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ప్రమాదంలో ఎవరైనా తల్లిదండ్రులను కోల్పోతే వారికి ఉద్యోగం వచ్చేలా చూస్తామని, బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందించే సహాయ సహకారాలు అందేలా చూస్తామని తెలిపారు. ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్ పై, ప్రమాదాన్ని తప్పుదారి పట్టించిన వారికి శిక్షపడేలా చూస్తామన్నారు. అంతకుముందు బాధితులు, వారి కుటుంబ సభ్యులతో జిల్లా కలెక్టర్, ఎంపీ మాట్లాడారు. ప్రమాదంలో గాయపడి సీరియస్ గా ఉన్న వారిని సవేరా ఆస్పత్రికి తరలించాలని ఆర్డీవో, తహసీల్దారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని, ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఖచ్చితంగా ప్రతి ఒక్క బాధ్యత కుటుంబాన్ని ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవ నాయుడు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఇన్చార్జి ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. ఆత్మారాం, సిఐ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

### - పల్లె సింధూర రెడ్డి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పుట్టపర్తి ఎస్బిఐ రోడ్ లోని ఆర్యవైశ్య ఆధ్వర్యంలో వాసవి సత్రంలో సత్య సాయి బాబా 99వ జన్మదిన వేడుకలు సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పేదలకు అన్నదానం చేయడం ఎంతో గొప్పదన్నారు. మనిషి తన సంపాదనలో కొంత ఆర్థిక సహాయాన్ని సమాజాభివృద్ధికి పంచినప్పుడే జీవితానికి తగిన సార్థకత ఉంటుందన్నారు. ఆర్యవైశ్యులు సేవాగుణంలో ఎంతో ముందు ఉంటారని వారిని ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అంతకు ముందు వాసవి సత్రంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి ఆర్యవైశ్య సంఘం నాయకులు వాసవి సత్ర సముదాయం శ్రీశైలం అన్నదాన సత్ర సముదాయం కమిటీ అధ్యక్షులు దేవికి వెంకటేశ్వర్లు , వాసవి కమిటీ సభ్యులు పోలేపల్లి ప్రవీణ్ ప్రశాంత్ కుమార్ తిరువీధుల జగదీష్ కలవల రామ్ కుమార్ ఓలేటి శంకర్ బాబు సెక్రటరీ దర్శి వాసు పున్నయ్య లు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు శ్రీరామ్ రెడ్డి బొమ్మయ్య ముద్దుపాటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారి ఆకస్మిక తనిఖీ



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎం.అగ్రహారం పంచాయతీ చెవిటివారిపల్లి ప్రభుత్వ పాఠశాలలో మండల వైద్యాధి కారిని కల్పనా రెడ్డి ఆదేశాల మేరకు జరుగుతున్న ఆర్ బి ఎస్ కే స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నివేదిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యాధికారులు విద్యార్థులకు నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పరీక్షలు పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాల మేరకు. ప్రతి విద్యార్థికి అవసరమగు వైద్య పరీక్షలు నిర్వహించి, పుట్టుకతో వచ్చే చెవిటి, మూగ, పలు లోపాలను గుర్తించి ఎటువంటి లోపాలున్న వారికి మెరుగైన చికిత్సల కొరకు జిల్లా ఆస్పత్రికి తరలించేందుకు ప్రభుత్వం వాహనం కూడా సమకూర్చుతుందని తెలిపారు. మానసిక రుగ్మతలు, చెవిటి, మూగ, పలు లోపాలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ఆమె తెలిపారు. కార్యక్రమంలో సి హెచ్ ఓ రామచంద్రారెడ్డి. ఏఎన్ఎం సరస్వతి, శ్రావణి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, నారాయణ. అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అహుడా చైర్మన్‌ను కలసిన పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య నాయకులు





**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నూతనంగా నియమితులైన అహుడా చైర్మన్ టిసి వరుణ్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డెరెక్టర్ అంకె ఈశ్వరయ్యలను శనివారం నగరంలోని వారి కార్యాలయంలో ఏపీ పంచాయితీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ ఆధ్వర్యంలో మర్యాపూరద్వకంగా కలసి పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ పంచాయితీ కార్యదర్శుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు మురళి కృష్ణ, అరుణ్, మల్లికార్జున, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద సంఘటనలో నలుగురి మృతిపై ఎమ్మెల్యే దిగ్భ్రాంతి



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని తలగాసి పల్లి క్రాస్ వద్ద ఆటోను బస్సు ఢీకొట్టిన సంఘటన అత్యంత విషాదకరమని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ఈ ప్రమాదంలో మరణించిన పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢసానుభూతి తెలియజేశారు.ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతోన్న వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. అధికారులు బాధితులకు అండగా నిలిచి, వారికి సరైన చికిత్స అందేలా చూడాలని ఎమ్మెల్యే శ్రావణి కోరారు.బాధితులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

# మృతుల కుటుంబాలను ఆదుకుంటాం

**- రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారిని పరామర్శించిన మంత్రి సవిత - మెరుగైన వైద్య సేవలను అందించండి**

**- పోస్టుమార్టం త్వరితగతిన పూర్తి చేయండి - వైద్యులను ఆదేశించిన మంత్రి**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని గార్లదిన్నే వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబాలను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత శనివారం రాత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మృతి చెందిన వారి మృతదేహాలను పరిశీలించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వివరాలను గురించి జిల్లా కలెక్టర్ సంబంధిత పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన సంఘటన అత్యంత బాధాకరమని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. త్వరితగతిన పోస్టుమార్టం పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో ఏడు మంది మృత్యువాత పడడం అత్యంత బాధాకరమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మృతుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారన్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని కూడా ఆదుకుంటామని తెలియజేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారికి మెరుగైన వైద్య సేవలను అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ జగదీష్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఇన్చార్జి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ ఆత్మారాం తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రత పట్ల ప్రత్యేక దృష్టి సారించండి

### - ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

హిందూపురం మేజర్ న్యూస్:- నియోజకవర్గంలో శాంతి భద్రతల పట్ల ప్రత్యేక దృష్టి సారించి ప్రశాంత వాతావరణం ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పోలీసులకు సూచించారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలో ఎమ్మెల్యే స్వగృహంలో శనివారం సాయంత్రం జిల్లా ఎస్పీ రత్న సమక్షంలో పోలీసులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో పట్టణ గ్రామీణ ప్రాంతాలలోఏ లాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. సమస్యల పట్ల పోలీస్ స్టేషన్ కి వచ్చే వారికి మర్యాద మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా తొలుత



జిల్లా ఎస్పీ రత్న. డి.ఎస్.పి కెవి మహేష్ సిఐలు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పుష్పగుచ్చారు అందించి అభినందించారు.

## పలువురు టిడిపి నేతలను సన్మానించిన నాయి బ్రాహ్మణ డైరెక్టర్





**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంనకు చెందిన పలువురు టిడిపి నేతలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ యం.ఆదినారాయణ మర్యాద పూర్వకంగా కలిసి తనకు డైరెక్టర్ పదవి రావడానికి సహకరించి నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులుని ఏపీ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ కలిసి శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాతృమూర్తి తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకురాలు బండారు లీలావతిని శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.టిడిపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటి సభ్యులు ఆలం నరసానాయుడు ని శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో శింగనమల మండలంలో టిడిపి పార్టీ కార్యక్రమాలలో క్రియాశీలకంగా పని చేసే విధంగా నన్ను ప్రోత్సహించి అన్ని విధాల అండగా నిలవడంతో పాటు నాకు సహాయ, సహకారాలు అందించిన టిడిపి నాయకులు, కార్యకర్తలం దరికి మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.మీ అందరి అభిమానం నేను జీవితంలో మరువలేనిదని తెలియజేశారు. ఈకార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ నాయి బ్రాహ్మణ సహకార కమిటీ సభ్యులు వెంకటప్ప,తాడిమర్రి సురేంద్ర, వెంకట్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అదానీ సిమెంట్ నాణ్యత ప్రమాణాలపై అవగాహన

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అదానీ సిమెంట్ తయారీ,ఉత్పత్తిలో సాంకేతికత, నాణ్యత ప్రమాణాలపై కాంట్రాక్టర్లు, డీలర్లకు అవగాహన కల్పించడం కోసం కంపెనీ బృందం బోయారెడ్డిపల్లిలోని సిమెంట్ ప్లాంట్ పర్యవేక్షణకు శనివారం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఏసీసీ అదానీ సిమెంట్స్ ప్లాంట్ ఆఫీసర్ ప్రశాంత్, టెక్నికల్ ఇంజనీరు ఉమాకాంత్, టెక్నికల్ ఆఫీసర్ నరేష్,తాడిపత్రి టెక్నికల్ ఆఫీసర్ మురారీలు కాంట్రాక్టర్లకు, డీలర్లకు సిమెంట్ ఉత్పత్తి వివిధ దశల ద్వారా మార్గనిర్దేశం, ముడి పదార్థం వెలికితీత నుండి తుది ఉత్పత్తి, ఉత్పాదక ప్రక్రియలో ఉపయోగించిన అధునాతన యంత్రాలు,పరికరాల గురించి వివరించారు. అనంతరం వారికి సర్టిఫికెట్లను కూడా అందచేశారు. సిమెంట్ ప్లాంటును సందర్శించిన కాంట్రాక్టర్లు, డీలర్లు కూడా నాణ్యత ప్రమాణాలపై హర్షం చేశారు.



ఆదాని సిమెంట్ పరిశ్రమ సర్టిఫికెట్లు అందుకున్న డీలర్లు, కాంట్రాక్టర్లు

# సభ్యత్వ నమోదులో రాప్తాడు అగ్ర స్థానంలో ఉండాలి

**-నాయకులు, కార్యకర్తలు మరింత వేగం పెంచాలి**
**-చెన్నేకొత్తపల్లి, రామగిరి మండలాల నాయకులకు పరిటాల సునీత దిశా నిర్దేశ్యం**



**రామగిరి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో రాప్తాడు నియోజకవర్గాన్ని అగ్ర స్థానంలో నిలిపేలా ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. నియోజకవర్గంలో సభ్యత్వ నమోదును మరింత వేగం పెంచే విధంగా నాయకుల్ని చైతన్యం చేశారు. చెన్నేకొత్తపల్లి, రామగిరి మండల కేంద్రాల్లోని తెలుగుదేశం పార్టీ శ్రేణులతో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో రాప్తాడు, ఆత్మకూరు మండలాలు సభ్యత్వ నమోదులో అగ్రస్థానంలో ఉండగా.. చెన్నేకొతపల్లి, రామగిరి మండలాలు వెనుకంజలో వున్న విషయాన్ని తెలియచేశారు. నియోజకవర్గంలో 65వేలకు పైగా సభ్యత్వ నమోదు చేయాల్సి ఉండగా.. ఇప్పటికే సగానికి పైగా పూర్తి చేశారన్నారు. అయితే ఈ రెండు మండలాలు మాత్రం వెనుకంజలో ఉన్న విషయాన్ని తెదేపా శ్రేణులకు తెలియజేసారు. కొన్ని క్లస్టర్ల పరిధిలో అనుకున్న టార్గెట్ కన్నా ఎక్కువ ఉండటంపై ఆమె అభినందించారు. స్థానిక సంస్థల ఎన్నికలు కూడా ఉన్న నేపథ్యంలో సభ్యత్వ నమోదు ఎంత ఎక్కువగా ఉంటే.. ఫలితాలు అంత బాగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి మండల టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు మండల కన్వీనర్ సుధాకర్ టిడిపి ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మారుతీ ప్రసాద్ మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు బిసి సెల్ కార్యదర్శి చితరంజన్ టిఎన్ఎస్ఎఫ్ రాప్తాడు ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ మండల క్లస్టర్ ఇంచార్జ్ ముప్పాల శివకుమార్ టిడిపి నాయకులు గుర్రం శ్రీనివాసులు నాగేష్ నాయుడు పేపర్ శ్రీనివాసులు పూజారి అక్కులప్ప డీలర్ నర్సయ్య రఘువీర చౌదరి తదిత టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజల ప్రయోజనార్థం పనిచేస్తున్న జర్నలిస్టులను గుర్తించండి

**-బత్తలపల్లి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మదనపు రామాంజనేయులు**
**-విస్తృతంగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సభ్యత్వ నమోదు**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** వ్యక్తిగత ప్రయోజనం ఆశించకుండా సమాజ హితం కోసం పని చేస్తున్న జర్నలిస్టులకు అన్ని వర్గాలు సహకరించి గుర్తించాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి మదనాపు రామాంజనేయులు, ధర్మవరం డివిజన్ ప్రధాన కార్యదర్శి జాంపుల అజయ్ చౌదరి పేర్కొన్నారు. శనివారం బత్తలపల్లిలో ఏపీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక పాత్రికేయులతో వారు సమావేశమయ్యారు. ప్రజాస్వమ్యంలో పత్రికా రంగాన్ని నాలుగో స్తంభంగా గుర్తించారని, ఆ స్థయీనికి సరైన న్యాయం చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్, హెల్త్ కార్డులు అందజేయాలన్నారు. 30 ఏళ్లు నుంచి జర్నలిజంలో పని చేస్తున్న వారికి పెన్షన్ సదుపాయం, ఆరోగ్యశ్రీ వర్తించే విధంగానూ, ఇళ్ల స్థలాలు తదితర అంశాలపైన చర్చించారు.. అనంతరం మండలంలోని పాత్రికేయులు అందరూ ఏపీయూడబ్ల్యూజే సభ్యత్వం తీసుకున్నారు. అనంతరం. అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన పాత్రికేయుడు చెన్నక్రిష్ణారెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ కార్యదర్శి కప్పల హరికృష్ణ. కార్యవర్గసభ్యులు మదనావు రాజశేఖర్, సాకే శ్రీనివాసులు. బత్తలపల్లి మండల పాత్రికేయుల సంఘం అధ్యక్షులు మదనపు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు నెట్టెం మల్లిఖార్జున, ప్రధాన కార్యదర్శి మంజుల రాధాకృష్ణ, కోశాధికారి చెన్నక్రిష్ణారెడ్డి, కార్యవర్గసభ్యులు మదనపు కృపాకర్ , మాతంగి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వజ్రాయుధం లాంటిది

**- డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కతి జున్ కుప్రా**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ పరిపాలన అధికారిని కతిజున్ కుప్రా తెలిపారు.
ఈ సందర్భంగా పట్టణంలోని రేగాటిపల్లి రోడ్ శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో, కళాశాల విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు అనేది రాష్ట్రంలో మంచి పరిపాలనకు శ్రీకారం చూపుతుందని తెలిపారు. ఓటును సద్వినియోగం చేసుకుంటే అభివృద్ధి కు మార్గదర్శకం సుగమం అవుతుందని తెలిపారు. 2025 జనవరి ఒకటవ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కూడా ఓటు నమోదు చేసుకోనుటకు అర్హులు అని తెలిపారు. ఓటు యందు ఫారం-6, ఫారం-6 ఏ, ఫారం-7, ఫారంబి8 వాటిపై కూడా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఓటు హక్కు మీ జన్మ హక్కు అని వారు తెలిపారు. యువతరం ఓట్లు ప్రగతికి మెట్లు అని తెలిపారు. అనంతరం ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు పోలింగ్ బూత్ కేంద్రాలు పరిశీలించారు. అక్కడ ఉన్నటువంటి బిఎల్ఓ లకు సూచనలు తీసుకోవలసిన జాగ్రత్తలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ డి టి ఈశ్వరయ్య, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ రాఘవరెడ్డి, సిబ్బంది రాజ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ హర్షవర్ధన్, అధ్యాపక బృందం, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో మార్పులు

**- ఎంపీడీవో సాయి మనోహర్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో భాగంగా ఇకపై రెండు నెలల పాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోయిన మూడో నెలలో ఒకేసారి ఆ మొత్తాన్ని చెల్లించే విధంగా ప్రభుత్వం నిర్ణయించిందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మొదటి నెలలో పెన్షన్ తీసుకోకపోతే, రెండో నెలలో రెండు నెలల పెన్షన్ మొత్తాన్ని కలిపి అందిస్తారని, అలాగే రెండు నెలల పాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోతే, మూడో నెలలో ఆ రెండు నెలల మొత్తాన్ని కలిపి మూడు నెలల పెన్షన్ మొత్తం ఒకేసారి అందించబడుతుందని తెలిపారు. మూడు నెలల పాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోతే, వారిని శాశ్వత వలసదారులుగా గుర్తించి, వారి పెన్షన్ ఆపివేయడం జరుగుతుందని, వారు తిరిగి తమ స్వస్థలనికి వచ్చిన తర్వాత పెన్షన్ పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేసుకుంటే, వారికి తిరిగి పెన్షన్ అందించబడుతుందని తెలిపారు. కావున పై విషయాలను పెన్షన్ దారులు గమనించాలని తెలిపారు.



# సత్యసాయి సేవలు చిరస్మరణీయం

**-మాజీ కౌన్సిలర్ డిష్ రాజు ఆధ్వర్యంలో చీరలు పంపిణీ**
**- ముఖ్యఅతిథిగా హాజరైన జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం**



**ధర్మవరం మేజర్ న్యూస్:** భగవాన్ సత్యసాయి బాబా సేవలు మరువలేనివని జనసేన రాష్ట్ర ప్రదానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి కొనియాడారు. సత్యసాయి బాబా 99వ జయంతి సందర్భంగా శనివారం పట్టణం లోనియాదవవీధిలో జనసేన పార్టీ నాయకులు డిష్ రాజు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం, దుస్తుల పంపిణీ, అన్నదానకార్యక్రమాలకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రదానకార్యదర్శిచిలకం మధుసూదన్రెడ్డి, ఆయన సతీమణి చిలకం ఛాయాదేవిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలను వారు పంపిణీచేశారు. అనంతరం రక్తదాన శిబిరం, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకం మాట్లాడుతూ... సత్యసాయిబాబా సూపరెస్పెషాలిటీ ఆస్పత్రిలో కొన్ని లక్షల మందికి ఉచిత వైద్యం అందుతోందన్నారు . అదేవిధంగా మారుమూలగ్రామాలకు సైతం తాగునీటిని అందించన ఘనత సత్యసాయిబాబాకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమ లో నాయకులు అడ్డగిరి శ్యాంకుమార్, డిష్ రాజు, సరితాల భాష,తొండమాల రవి, తోపుదుర్తి వెంకటరాముడు, గొట్లూరు చంద్ర, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## చమన్ కుమారుడి సమక్షంలో జన్మదిన వేడుకలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పాత్రికేయుడు కే శివయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం వైయస్ ఆర్ సర్కిల్ లోని యుడీ కుళ్ళయప్ప ఇంటిలో జన్మదిన వేడుకలు నిర్వహించగా అందుకు ముఖ్యులుగా, మాజీ జెడ్పీ చైర్మన్ చమన్ సాబ్ కుమారుడు ఉమర్ ముక్తియర్, యూడీ కుల్లాయప్ప కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో పాత్రికేయులు మహేష్, జగదీష్, బాబాఫక్రోద్దిన్, శీనా, వేణు, మనోహర్, జి పి నరసింహులు, ఇనాయత్, మూర్తి, గంగాధర్, మైనారిటి నాయకులు యూడీ బాబు, డోల్ బాబులు పాల్గోన్నారు.

## రాము నాయక్ మృతికి నివాళులు

**- మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయితీ పొప్పనపల్లి తండా కు చెందిన వాలంటీర్ సతీష్ తండ్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాము నాయక్ శుక్రవారం మల్లాపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ శనివారం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని సప్తగిరి కాలనీ ,షిర్డినగర్, అడదాకులపల్లి వాసుల ఆధ్వర్యంలో 300 వందల సంవత్సరాలు మునుపు వెలిసిన ఆంజనేయ స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమందేపల్లి పెనుకొండ మండలల మధ్య వెలసిన ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు జరుపుతూ, 2021 కరోనా సమయంలో షిర్డినగర్, సప్తగిరికాలనీ వాసులు అడవి లో ఉన్న ఈ దేవాలయం ను సందర్శించి,శిథిలావస్థలో ఉన్న ఆంజనేయస్వామి గుడిని చూసి, దాని అభివృద్ధి కోసం అప్పటి నుండి చందాలు వేసుకుని, ప్రతి సంవత్సరం కార్తికమాస నాలగవ శనివారం ఆంజనేయస్వామి గుడిలో విశేష పూజలూ నిర్వహించి, జ్యోతి మోసి, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆలయ అభివృద్ధి సభ్యులు,ఆంజనేయస్వామి విగ్రహనికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళలు జ్యోతిని గుడి చుట్టు మోశారు.

## ఘనంగా శ్రీ సత్యసాయిబాబా జయంతి వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయిబాబా వారి 99వ జయంతి వేడుకలను మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎం. కొత్తపల్లి నందు ఘనంగా జరపడం జరిగింది. ఈ సమావేశమునకు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల (కంప్లెక్స్ చైర్మన్ ) మల్లాపల్లి ప్రధానోపాధ్యాయులు శ్రీ జైసింహారావు, ఎంపీపీస్ ఎం. కొత్తపల్లి ప్రధానోపాధ్యాయులు ఎం. సూర్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీమతి నాగలీల, ఇ. సుధాకరరెడ్డి, శ్రీరాములు, పురుషోత్తం, రజని, మరియు మిక్సచర్ కృష్ణారెడ్డి, రంగారెడ్డి పాల్గొనడం జరిగింది.

# వర్క్ ఇన్‌స్పెక్టర్ ఆదికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలంలో శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు వర్క్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న పశువుల ఆదినారాయణ మృతి చెందడంతో పుట్టపర్తి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి , మరియు రాచం రెడ్డి భాస్కర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు వారితోపాటు వైయస్ఆర్సీపీ నాయకులు మాజీ డి ఈ రాచం రెడ్డి భాస్కర్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు నివాళులర్పించారు

# పాలనాదక్షతకు మహారాష్ట్ర ఓటర్లు పట్టం కట్టారు

## - ఎంపీపీ ఆదినారాయణ యాదవ్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దేశ సమగ్రత, సార్వభౌమత్వం పరిరక్షణ, ఆత్మనిర్భర, దేశ సంక్షేమం, అభివృద్ధికి చేస్తున్న సేవలు, పలు రాష్ట్రాల్లో కూటమి ప్రభుత్వాలు అందజేస్తున్న ప్రజారంజక పాలన ను గుర్తించిన మహారాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి అండగా నిలుస్తూ అఖండ మెజారిటీ అందించడం అభినందనీయమని, ఈ ఫలితాలు కూటమి ప్రభుత్వాలపై మరింత బాధ్యత ను పెంచాయని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ తెలిపారు. కూటమి ప్రభుత్వానికి అఖండ మెజార్టీ అందించిన మహారాష్ట్ర ప్రజలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి కూటమిపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని ఉమ్ముకానీయక కూటమి ప్రభుత్వాలు కృషి చేస్తాయని తెలిపారు.

# ఎన్డీఏ కూటమి ఘన విజయంతో సంబరాలు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడంతో శ్రీ సత్య సాయి జిల్లాలో బిజెపి నాయకులు ఎన్డీఏ కూటమి సభ్యులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యా వైద్య ఆరోగ్య మంత్రి వై సత్య కుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి విజయం సాధించడానికి నాయకులు కార్యకర్తలు క్రమశిక్షణ దీనికి నిదర్శనమని అందుచేత ప్రజల్లో ఆదరాభిమానాలు పెరిగిపోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్ర యువమోర్చా అధ్యక్షులు మిట్ట వంశి కృష్ణ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండమరాజు, బాలగంగాధర్,, లాయర్ హరికృష్ణ, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్యసాయి జయంతి సందర్భంగా అన్నదానం

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి పరిసర ప్రాంతాల్లో సత్యసాయి 99వ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలను భక్తులు విస్తృతంగా చేపట్టారు. ప్రశాంతి గ్రామంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎదురుగా సాయి ప్రశాంతి భక్త బృందం ఆధ్వర్యంలో ఉదయం నుండి నాలుగు గంటల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సత్యసాయి చిత్రపటానికి భక్తులు పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని చేపట్టారు. భక్త బృందం ఆధ్వర్యంలో ఉచిత అన్న ప్రసాదాలను అందించారు. అదేవిధంగా బస్టాండ్ సమీపంలోని ఆటో స్టాండ్ వద్ద భక్తులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ సమీపంలో, గణేష్ కూడలి,, చిత్రావతి రోడ్డు, యనమల పల్లి సర్కిల్, సత్యమ్మ దేవాలయం కరెంట్ ఆఫీస్ రష్యన్ వెంకటేష్ ఆధ్వర్యంలో తదితర ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు మజ్జిగ మంచినీళ్లు, పంపిణీ చేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఎలాంటి ఎక్కడి భక్తులకు అక్కడే అన్నదాన కార్యక్రమాలను పుట్టపర్తి వాసులు కలిగించారు. ప్రశాంతి నిలయంలో 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఇందులో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. సత్య సాయి బాబా చూపిన మార్గంలో నడుచుకోవడానికి ఎంతో మంది భక్తాదులు ముందుకు రావడంతో ఈ కార్యక్రమం చేపట్టామని ప్రశాంతి గ్రామం భక్త బృందం తెలిపారు. సత్యసాయి జయంతి రోజున ఈ కార్యక్రమం నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కుల పంపిణీ

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పుట్టపర్తి నియోజకవర్గం పరిధిలోని పలు మండలాలకు చెందిన 13 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 19 లక్షల రూపాయల చెక్కులను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు అందజేశారు. శనివారం పుట్టపర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కేంద్రమైన బుక్కపట్నం గ్రామానికి చెందిన చీకటి నరేష్ కు నాలుగు లక్షలు, పుట్టపర్తి మండలం వెంగళమ్మ చెరువు కు చెందిన ఈడిగ నీళ్ల రమణ కు ఐదు లక్షలు, పాము దొడ్డి రామక్కకు 18000, ఓడిసి మండలం కొండకమర్ల కు చెందిన అల్లాబకాష్ కు రెండు లక్షలు, దేరంగుల ఆదర్శ్ కు 45000, ముంతాజ్ అలీ ఖాన్ కు 2.24 లక్షలు, శంకరమ్మ కు 1.53 లక్షల



రూపాయల చెక్కులను అందజేశారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# ప్రమాదం పొంచిఉన్నా పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** కదిరి -రాయచోటి ప్రధాన రహదారిపై మండలంలోని ధనియానిచెరువు చెరువు ప్రాంత సమీపంలో ప్రమాదం పొంచి ఉంది. రోడ్డు మరమ్మతుల కారణంగా సైట్ రోడ్డు ఏర్పాటు చేయగా.. ప్రతిరోజు సైడ్ రోడ్డులో వాహనాలు కూరుకుపోతున్నాయి. వాహన దారులు ఆర్ అండ్ బి అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కదిరి రాయచోటి రోడ్డు పనుల్లో భాగంగా ఈ ప్రాంతంలో గతంలో కల్వర్ట్ నిర్మాణం చేపట్టారు. రహదారి కోసం పక్కనే మరో రహదారి ఏర్పాటు చేసి రాకపోకలు సాగిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి నీరు ప్రవహిస్తూ రోడ్డు మీదుగా పోవడంతో వాహనాలు రాకపోకలు సాగడం వాటివల్ల శనివారం సైతం బురద కూరుకుపోయి పెద్ద గుంతల ప్రమాదానికి పొంచి ఉంది వాహనాలు ఇరుక్కుపోయి స్తంభించి పోతున్నాయి. వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కలగకుం డా ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని. రాకపోకలకు అంతరాయం కలగకుండా కొద్దిపాటి మరమ్మత్తులు చేయాలని ప్రయాణికులు అంటున్నారు. ప్రతి రోజు నిత్యం ఈ ప్రధాన రహదా



రిలో ఏదో వాహనం ఇరుక్కుపోవడం తో వేరే వాహనం పోవడానికి వీలు లేక నిలిచిపోతున్నాయి. వాటి వల్ల దూర ప్రయాణికులు, ఉద్యోగస్తులు తమ విధులకు పోవుటకు విసుగెత్తిపోతుందని అంటున్నారు. అక్కడ ఉన్నటువంటి గుంత పూర్చి చదును చేస్తే ప్రయాణాలు సాగుతాయని సంబంధిత అధికారులు చొరవ చూపించాలని ప్రయాణికులతో పాటు వాహనం మండల ప్రజలు కోరుతున్నారు.

# మంత్రి సత్యకుమార్‌ను సన్మానించిన బిజెపి మైనార్టీ నాయకులు

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : పుట్టపర్తి భగవాన్ సత్యసాయి బాబా 99 వ జయంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరయ్యారు. సందర్భంగా నంబుల పూలకుంట మండల కేంద్రానికి చెందిన బిజెపి మైనార్టీ సెల్ నాయకులు షేక్ బాబ్ జాన్ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా అని మంత్రి ని మైనార్టీ నాయకులు షేక్ బాబ్ జాన్ దుశ్శాలువ కప్పి సన్మానించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి చేస్తున్న కృషి అమోఘ మని ఆయన కొనియాడారు. సత్య సాయి బాబా జయంతి వేడుకలు పాల్గొనడం మందులతో పాటు తనకు సంతోషంగా ఉందని



ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పులకుర్తి చంద్రకు మండల వైసీపీ కన్వీనర్ పదవి దక్కేనా?

## ఆశావహుల్లో ఎవరికి వారే యమునా తీరే చందంగా వైసీపీ నాయకులు?

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల వైసీపీ కన్వీనర్ గా సుదీర్ఘ కాలం పాటు పనిచేసిన ఎం. వన్నూరు స్వామి ఇటీవలే రాజీనామా చేసిన విషయం విధితమే. అయితే హీరేహాళ్ మండలంలో బోయ(వాల్మీకి ) సామాజిక వర్గానికి సంబంధించిన వ్యక్తిగా, మృదు స్వభావిగా, వైసిపి బీసీ సెల్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న పులకుర్తి కి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు పులకుర్తి చంద్రకు మండల కన్వీనర్ పదవి రేసులో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో వైసీపీ అధిష్టాన పెద్దలు బీసీ లకు ఇస్తే పులకుర్తి చంద్రకు మొగ్గు చూపుతారా, లేక వేరే సామాజిక వర్గానికి కట్టబెడతారా అనే కోణంలో చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. పులకుర్తి చంద్ర గత వైసీపీ పార్టీ ఆవిర్భావం నుంచి క్రమశిక్షణ నాయకుడుగా, మండలంలో మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి. ఇలాంటి తరుణంలో ఆయననే మండల వైసీపీ కన్వీనర్ గా చేస్తే బాగుంటుందని ప్రజలు అనుకుంటున్నారు. అంగ బలము, ఆర్భాట బలము, ఉన్న సామాజిక వర్గం కావడంతో అధిష్టానం అతనికి అవకాశం ఇస్తే పార్టీని గాడిలో





పెడతానని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మండలంలో మరో వైసీపీ నాయకుడు హెూస గుడ్డం గ్రామానికి చెందిన హెచ్ కె హనుమంత్ రెడ్డి వైసీపీ పార్టీ ఆవిర్భావం నుంచి సామాన్య కార్యకర్తగానే ఉంటున్నాడు. తమ కురుబ సామాజిక వర్గం కూడా మండలంలో అత్యధిక జనాభా ఉందని తమ సామాజిక వర్గానికి ఇవ్వాలంటూ హనుమంత్ రెడ్డి డిమాండ్ చేస్తున్నాడు. అవకాశం కల్పిస్తే తాను కూడా మండల కన్వీనర్ రేసు లో ఉన్నట్లు ఆయన సన్నిహిత వర్గంతో చెబుతున్నారు. మరి రెడ్డి సామాజిక వర్గం నుంచి సోమలాపురం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, మురడి మాజీ ఎంపిటిసి సభ్యుడు మురళీధర్ రెడ్డి, నాగలాపురం అంజిరెడ్డి, వాల్మీకి సామాజిక వర్గం నుంచి తొండ వెంకటేశులు, మైనార్టీ నాయకుడు రామ్ తుల్లా, ఆశావావులు కనిపిస్తున్నారు.. మరి ఏ సామాజిక వర్గానికి కన్వీనర్ పదవి వరిస్తుందో వేచి చూడాల్సిన సమయం ఉంటుందని కార్యకర్తల గుసగుసలు వినిపిస్తున్నాయి.

# మోదీ నాయకత్వం పట్ల మహారాష్ట్ర ప్రజలు విశ్వాసం ప్రకటించారు

## - రాహుల్ గాంధీ జాతికి క్షమాపణ చెప్పాలి - వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల మహారాష్ట్ర ప్రజలు విశ్వాసం చూపారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి లోని బిజెపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు బిజెపి మూల సిద్ధాంతమైన అంత్యోదయకు పట్టం కట్టారన్నారు. విశ్వ నాయకుడిగా ఎదిగిన నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల ఆ రాష్ట్ర ప్రజలు విశ్వాసం ప్రకటించారని, మహారాష్ట్రలో వరుసగా మూడోసారి విజయం సాధించడం చిన్న విషయం కాదన్నారు. గత లోక్ సభ ఎన్నికలలో బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు తొలగిస్తారని చేసిన అసత్య ప్రచారం వల్ల నాడు ఎన్డీఏ కూటమికి కాస్త దెబ్బ తగిలింది అన్నారు. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర లలో దాని ప్రభావం చూపిందన్నారు. ఫలితంగా కొన్ని సీట్లను కాంగ్రెస్ కూటమి గెలుచుకుందన్నారు. నాడు ఎన్నికలలో కాంగ్రెస్ కూటమి చేసింది అసత్య ప్రచారమని ప్రజలు తెలుసుకున్నారని, గతంలో చేసిన తప్పిదాన్ని తెలుసుకున్న వారు ఎన్నికలలో బిజెపికి పట్టం కట్టారన్నారు. రాజ్యాంగం అంటే ఏమిటో తెలియని వ్యక్తి రాహుల్ అని, ప్రియాంబుల్ కూడా ఏనాడు చదవని వ్యక్తి అని, రాజ్యాంగాన్ని అవమానించినం



దుకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలన్నారు. జార?ండ్ లో తక్కువ సీట్లు రావడానికి పార్టీ సమీక్ష నిర్వహిస్తుందని, ఎక్కడ పొరపాటు జరిగిందో విశ్లేషించుకుని భవిష్యత్తులో సర్దిద్దుకుంటామన్నారు. దేశంలోని అనేక పెద్ద రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవుతోందని, అనేక రాష్ట్రాలలో చిన్నచిన్న పార్టీలలో మనుగడ సాధిస్తుందన్నారు. ఐదేళ్ల క్రితం 151 సీట్లతో గెలిచిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గత ఎన్నికలలో 11 సీట్లకు పరిమితమైందని, ప్రజలు పార్టీ పట్ల నమ్మకాన్ని ప్రదర్శించడంతో అనేక రాష్ట్రాలలో బిజెపి వరుసగా గెలుస్తోందన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని అందుకే ప్రజలు తమ పార్టీని గెలిపిస్తున్నారన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ నేతలు మహారాష్ట్రలో తమ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రచారం చేసినప్పటికీ ప్రజలు వాటిని నమ్మలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో పాటు దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో అవినీతికి పాల్పడడంలో సిద్ధహస్తుడు అనుకున్న జగన్మోహన్ రెడ్డి అమెరికా లాంటి దేశంలో కూడా అవినీతికి పాల్పడవచ్చు అని రుజువు చేశాడన్నారు. కేంద్రంలో ఉన్న మంత్రి గడ్కరి వల్ల శ్రీ సత్య సాయి జిల్లాలో జాతీయస్థాయి రహదారుల నిర్మాణం జరుగుతోందని, శ్రీ సత్య సాయి జిల్లాపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయి, ఈ ప్రాంతాన్ని ఒక ఎలక్ట్రానిక్ హబ్ గా మార్చడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో పెద్ద సంఖ్యలో భూములు అందుబాటులో ఉన్నాయని అన్ని రకాల రవాణా సౌకర్యాలు సైతం ఇక్కడ ఉన్నాయని ఈ ప్రాంతం వేదంగా అభివృద్ధి చెందుతుందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం మార్పు అనేది ఆ వాస్తవమని, అలాంటి ప్రతిపాదన ఎక్కడా లేదన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, ఉపాధ్యక్షులు కొండమరాజు, మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# రైతు సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రత్యేక శ్రద్ధ

## - చెరువు కింద ప్రతి రైతు సాగు చేసుకోవచ్చు - నీటిని విడుదల చేసిన మంత్రి సత్య కుమార్, శ్రీరామ్, మధు

**ధర్మవరం మేజర్ న్యూస్:** రైతు సంక్షేమం వారి అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని అందుకు అనుగుణంగా చెరువు కింద ఆయకట్టు రైతులు సాగు చేసుకునే వీలుగా నీటిని విడుదల చేయడం జరిగిందని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేగాటిపల్లి మధుసూదన్ రెడ్డి తో కలిసి మంత్రి సత్య కుమార్ ధర్మవరం మండలం రావులచెరువులో జల హారతి నిర్వహించారు. మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ ధర్మవరం చెరువు వద్ద తూములు ఎత్తి రైతు ఆయకట్టు కింద సాగు చేసుకునే వీలు కల్పించారు. రైతుల సౌలభ్యం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఏడాది వర్షాలతో పాటు హంద్రీనీవా ద్వారా చెరువులకు మీరు రావడంతో



ఎక్కడ చూసినా వాగులు వంకలు చెరువులు పొంగిపొర్లుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి తన సౌలభ్యం కోసం నీటిని విడుదల చేయకుండా రైతులతో చెలగాటమాడా రన్నారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రైతుల పట్ల ప్రత్యేక చొరవ చూపుతుండడం ఆనందించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రంలోనే కాకుండా దేశంలో రైతులంతా బాగుంటేనే ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని తలచే నాయకుడు చంద్రబాబునాయుడు ఈసారి రైతుల ఆశయం మేరకు చెరువు నీటిని విడుదల చేయడం జరిగిందని ప్రతి ఒక్క రైతు సాగు ద్వారా ఆ నీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కమతం కాటమయ్య టిడిపి నాయకులు పోతుకుంట లక్ష్మన్న, మహేష్ చౌదరి, చెన్నారెడ్డి బిజెపి నాయకులు కురుబ కార్పొ రేషన్ మాజీ చైర్మన్, మాజీ ఎంపీపీ కోటి సూర్య ప్రకాష్ బాబు, హరీష్, సాకే ఓబులేసు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

# సత్యసాయి బాబా జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి

ధర్మవరం మేజర్ న్యూస్: శ్రీసత్యసాయిబాబా 99వ జయం తివేడుకలలో భాగంగా స్థానిక లక్ష్మీచెన్నకేశవపురంలో శనివారం నిర్వహించిన కార్యక్రమాల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్లో ఏర్పాటుచేసిన సత్యసాయిబాబా చిత్రపటం వద్ద ప్రత్యేక పూజల్లో మంత్రిపాల్గొని పూజలు చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మం త్రి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, అనం తపురంజిల్లా బీజేపీ అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ, కురుబ కార్పొరేషన్ మాజీ రాష్ట్ర చైర్మన్ కోటి సూర్య ప్రకాష్ బాబు, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణయాదవ్, నాయకులు హరీశ్ బాబు, దోలారాజారెడ్డి, పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చాలా బాధాకరం..

## - వైయస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు, ఏడుగురు మృతి చెందడం చాలా బాధాకరమని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆవేదన



వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం సాయంత్రం మృతదేహాలను పరిశీలించి వారి కుటుంబాలకు ఆయన సానుభూతిని వ్యక్తం చేశారు. గార్లదిన్నె మండలం కలగాసుపల్లె వద్ద ప్రమాదం జరిగిందన్నారు. ఈ ప్రమాదంలో వ్యవసాయ కూలీలు వెళ్తున్న ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. సర్వజనాస్పత్రి లో బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరిన అనంత. ఆయనతో పాటు వైయస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సాకే చంద్ర, మారుతి నాయుడు ఉన్నారు.

# నేడే జీ తెలుగులో... మారుతినగర్ సుబ్రహ్మణ్యం

## - మధ్యాహ్నం 3 గంటలకు ప్రేక్షకులను అలరించనున్న చిత్రం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** రావు రమేష్, ఇంద్రజ జంటగా నటించిన మారుతీ నగర్ సుబ్రమణ్యం, నవంబర్ 24న ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు జీ తెలుగులో ప్రసారమై ప్రేక్షకులను అలరించినట్లు జీ తెలుగు బృందం తెలిపారు. ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం




మరో సరికొత్త సినిమాతో రాబోతోంది. విలక్షణ నటుడు రావు రమేష్ ప్రధానపాత్రలో నటించిన మారుతీనగర్ సుబ్రమణ్యం సినిమాని ఈ ఆదివారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా ప్రసారం చేస్తోంది. కడుపుబ్బా నవ్విస్తూనే ఆలోచింపజేసే కామెడీ అండ్ ఎమోషనల్ ఎంటర్టైన్ మెంట్ తో ప్రేక్షకులను మెప్పించనుంది. కావున ప్రతి ఒక్కరూ వీక్షించి జీ తెలుగును ఆశీర్వదించండనీ కోరుతున్నారు.

# కరవు రహిత ధర్మవరాన్ని చూడటమే ప్రభుత్వ లక్ష్యం





-ప్రతి నీటి బొట్టును వృథా కానివ్వకుండా రైతులకు అందిస్తున్నాం
-గతంలో బోటు షికార్ల కోసం
ఆయకట్టు రైతులకు అన్యాయం చేశారు
-చెరువు ఆయకట్టుకు నీటి విడుదలలో....
-మంత్రి సత్య కుమార్, పరిటాల శ్రీరామ్, మధు వ్యాఖ్యలు

**ధర్మవరం మేజర్ న్యూస్:** కరవు రహిత ధర్మవరాన్ని చూడటమే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సత్య కుమార్, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన నాయకులు మధుసూదన్ రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం హంద్రీనీవా నీటి ద్వారా నిండిన రావులచెరువు వద్ద గంగపూజ నిర్వహించారు. శనివారం రావుల చెరువు చెరువు హంద్రీనీవా నీటితో నిండడంతో గ్రామస్తులు తో కలిసి సత్య కుమార్ పరిటాల శ్రీరామ్, మధుసూదన్ రెడ్డి లు జల హారతి నిర్వహించారు. అనంతరం ధర్మవరం చెరువు ఆయకట్టుకు నీరు కూడా విడుదల చేశారు. ఈ నీరు చిన్నూరు, చిన్నూరు బత్తలపల్లి,ధర్మపురి పంచాయతీ, తుమ్మల, తిప్పేపల్లి గ్రామ పరిధిలోని వందల ఎకరాలుకి అందనుంది. దీంతో రైతుల్లో హర్షాతిరేఖాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ హంద్రీనీవా ద్వారా ధర్మవరం నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో బోటు షికారుల కోసం, తమ విలాసాల కోసం ధర్మవరం చెరువు పూర్తిస్థాయిలో నిండినప్పటికీ ఆయకట్టుకు నీరు విడుదల చేయలేదని శ్రీరామ్ విమర్శలు చేశారు.ఆ రోజే తాము స్పష్టంగా చెప్పామని అధికారంలోకి రాగానే.. ఆయకట్టుకు నీరు విడుదల చేసి చూపిస్తామని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. ఇప్పుడు ధర్మవరం నియోజకవర్గానికి వచ్చిన ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకొని రైతుల పొలాలు తడిపే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రావులచెరువుకు హంద్రీనీవా నీరు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంకా ఇక్కడి నుంచి పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాలకు కూడా నీరందించాలని చూశామని.. కానీ అనివార్య కారణాల వల్ల ఇది సాధ్యం కాలేదన్నారు. అయితే కచ్చితంగా రానున్న రోజుల్లో ధర్మవరంలోని ప్రతి చెరువును నింపడమే కాకుండా.. ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం రైతుల కోసం ఎంత ఖర్చు చేయడానికైనా, ఏ నిర్ణయం తీసుకోవడానికైనా సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యానించారు. టిడిపి నాయకులు మహేష్ చౌదరి, లక్ష్మన్న, మాజీ ఎంపీపీ వేణుగోపాలరెడ్డి, చెన్నారెడ్డి, బీజేపీ నాయకులు మాజీ ఎంపీపీ, మాజీ కురుబ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కోటి సూర్య ప్రకాష్ బాబు, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# 26న రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలపై ధర్నాను జయప్రదం చేయండి



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఈ నెల 26న రైతాంగ సమస్యలపై అనంతపురంలోని కలెక్టరేట్ ముందు జరుకు ధర్నాను విజయవంతం చేయాలని శని వారం మండల కేంద్రంలో కరపత్రాలు విడుదల చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భ ంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కృష్ణమూర్తి మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టేది రైతులు, సర్వసంపదలు సృష్టించేది కార్మికులు, కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రతరం చేసింది ముఖ్యంగా దేశ రైతాంగాన్ని సర్వనాశనం చేయడానికి మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చినప్పుడు రైతాంగ ఉద్యమం లేచినప్పుడు ఉద్యమ ఒత్తిడికి తలకి ప్రధాన నరేంద్ర మోడీ రైతన్నలను క్షమాపణలు కోరే మూడు నల్ల చట్టం వ్యవసాయ చట్టాలనుకున్నాడు, అయితే ఈ ఉద్యమ సమయంలో రైతులు లేవనెత్తిన ముఖ్యమైన డిమాండ్లు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న ప్రధానమంత్రి నోరు మెదపడం లేదు. ముఖ్యంగా రైతులు పండించిన అన్ని పంటలకు కనీసం మద్దతు ధర ప్రకారం చట్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు 2022న రద్దు చేయాలని, వ్యవసాయ మోటార్లకు గృహ వినియోగానికి రిపేర్ స్మార్ట్ మీటర్లు బిగింపు ఆపాలి రైతులకు అన్ని రకాల రుణాలను మాఫీ చేయాలి కేరళ తరహాలో రైతులు చట్టం చేసి అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలన్నారు. అనంతపురం జిల్లాకు సరిపడా నికరజలాలు కేటాయించి శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలి, ఆంద్రినివా ప్రాజెక్టు పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి రైతులకు వ్యవసాయ కార్మికులకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి, ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచి రోజుకు వేతనం 600 రూపాయలు పెంచాలి, కార్మిక హక్కులను కాలరాచే నాలుగు లేబర్ కోర్లను రద్దు చేయాలన్నారు. అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజనం పారిశుద్ధ వెలుగు నేషనల్ హెల్త్ మిషన్ సమగ్ర శిక్ష ఉపాధి హామీ తదితర స్కీం వర్కర్లు ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం, పెన్షన్ గ్రాడ్యుటీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలి, కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, ధరలను నియంత్రించాలి, ఆహారం మందులు వ్యవసాయం ఉపకరణాలపై జిఎస్టి రద్దు చేయాలని, పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ పై ఎక్సైజ్ పనులు తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కరీము, రైతు సంఘం మండల నాయకులు నారాయణరెడ్డి తదితరులు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టపర్తి

## బాబా 99వ జన్మదిన వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి సత్యసాయిబాబా 99వ జన్మదిన వేడుకలు పట్టణములో పలుచోట్ల ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని శ్రీ సత్య సాయి సేవాసమితి సుబ్బదాసు భజన మందిరములో నారాయణ సేవ కార్యక్రమాన్ని కూడా సేవాదళ్ సభ్యులు సాంబశివుడు, వెంకటేశు, నాగిరెడ్డి, లక్ష్మీనారాయణ, కాకుమానిసాగర్ జనార్ధన నిర్వహించారు. అనంతరం 1400 మంది కు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాకుండా ప్రత్యేక వైద్య శిబిరంలో నిర్వహించి వందలాదిమందికి మందులు పంపిణీ కూడా నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్ ,బిస్కెట్స్, పండ్లు కూడా పంపిణీ చేశారు. సేవాదాతగా కంచి కొమ్మల శ్రీనివాస్ కలవల సుకుమార్ నిర్వహించడం పట్ల వారు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

### వైజాగ్ న్యాయ విద్యార్థిపై అత్యాచారాన్ని నిరసిస్తూ

# కళాజ్యోతిలో న్యాయవాదులు, విద్యార్థుల నిరసన



**ధర్మవరం మేజర్ న్యూస్:** వైజాగ్ స్టూడెంట్ పై గ్యాంగ్రేపు నిరసిస్తూ పట్టణంలో ఆలిండియా లాయర్ యూనియన్ ఆధ్వర్యంలో న్యాయ వాదులు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనచేశారు. శనివారం న్యాయ వాదులు విద్యార్థులతో కలిసి కళాజ్యోతి సర్కిల్కు చేరుకుని అక్కడ నిరసన చేశారు. అనంతరం న్యాయవాదులు – మాట్లాడుతూ.. విద్యార్థిని పట్ల అమానుషంగా ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కళాశాలలో విద్యార్థిని సమస్యలపై తరచుగా కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. మీడియా, సినిమాల్లో అశ్లీలతను నియం త్రించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్త్రీలపై దాడులను అరికట్టాలని, దాడులను పాల్పడేవారిని త్వరితగతిన శిక్షించేందుకు తగినయంత్రాంగాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేయాలన్నారు. ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఇడప బత్తిని ప్రసాద్, న్యాయవాదులు సుమమలత, బాలత్రిపురసుందరి, బార్గవి, విద్యార్థిసంఘం నాయకులు నరేంద్ర, నంద పాల్గొన్నారు.

### విద్యార్థులకు విద్యతో పాటు

# వృత్తి విద్యపై అవగాహన అవసరం

-ఐటీ ఇన్స్ట్రక్టర్ కవిత -కంప్యూటర్ శిక్షణ పై విద్యార్థులకు అవగాహన



**రామగిరి మేజర్ న్యూస్ :** విద్యార్థులకు విద్యతో పాటు వృత్తి విద్యపై అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని ఐటీ ఇన్స్ట్రక్టర్ కవితా పేర్కొన్నారు. మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో శనివారం విద్యార్థులను స్థానిక సచివాలయం పరిశీలనకై వృత్తి విద్యా శిక్షకులు తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంప్యూటర్ పై అవగాహన కల్పించి జీవితంలో విద్యార్థులు రాణించాలంటే కచ్చితంగా కంప్యూటర్ పై అవగాహన ఉండాలని తెలిపారు. 9 10వ తరగతి విద్యార్థులకు వృత్తి విద్యపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇంచార్జ్ ప్రిన్సిపల్ ప్రమీల మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్ పై విద్యార్థులకు అవగాహన అవసరమని ఆమె తెలిపారు. విద్యార్థులు ఒకేషనల్ కోర్సులపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అరుణ సుకన్య ,విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబా జయంతి వేడుకల్లో భక్తులకు ప్రసాదం పంపిణీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం బూదిలి గ్రామంలో శనివారం కంసల మీనాక్షి కంసల వేణుగోపాల చారి దంపతులు శ్రీ భగవాన్ సత్యసాయి బాబా 99వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆ యొక్క పుణ్య దంపతులు చేతుల మీదుగా బూదిలి గ్రామ ప్రజలు, భక్తులు స్వామి వారి ప్రసాదంను స్వీకరించడం జరిగింది.

## ఘనంగా సత్య సాయి బాబా జయంతి వేడుకలు




**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ సత్య సాయి బాబా భజన మందిరములో బాబా 99వ జన్మదిన వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నగర సంకీర్తన సాయంకాలం ఓంకారం, వేదం, భజనలు, బాలవికాస్ చిన్నారులచే నారాయణ సేవ వంటి కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం సత్యసాయి బాబా యొక్క విశిష్టతను తెలియజేశారు. చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు జరిపి భజనలు నిర్వహించారు. సత్యసాయి బాబా జయంతి సందర్భంగా కేకును కట్ చేసి భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ సీతారాములు, కమిటీ కన్వీనర్ అశ్వర్థ నారాయణ, కుర్లపల్లి వెంకటరాముడు, శ్రీరాములు, ఉపాధ్యాయుడు కుమార్, మహిళా కన్వీనర్, అరుణమ్మ, రత్నమ్మ, శ్రీలత, రాధమ్మ తదితర భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అందరూ బట్ట సంచులు వాడితే ప్లాస్టిక్ రహిత అనంతపురముగా తీర్చిదిద్దవచ్చు

- నగరంలో వివిధ ప్రాంతాల్లో 3వేల బట్ట సంచులు అందచేసిన డిస్కవర్ అనిల్ కుమార్
- ప్రజలకు ఉచితంగా బట్ట సంచులు అందచేసి ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన
- గ్రీన్ ఆర్మీస్ సభ్యుల అవగాహనకు ప్రజల నుంచి విశేష స్పందన






**అనంతపురము మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్‌ను నిర్మూలించి.... పర్యావరణాన్ని కాపాడేలా నగరంలో ప్రజలందరూ బట్ట సంచులు మాత్రమే వినియోగించుకుని.... అనంత నగరాన్ని ప్లాస్టిక్ రహితంగా నగరంగా తీర్చిదిద్దేలా కార్యచరణ రూపొందించనున్నట్లు డిస్కవర్ అనంతపురము అనిల్ కుమార్ తెలియజేశారు. నగరంలో ప్లాస్టిక్ కవర్లు వాడకుండా పర్యావరణహిత బట్ట సంచులు వాడాలన్న సంకల్పంతో లక్ష్యంతో ఆయన మహా యజ్ఞాన్ని మొదలెట్టారు. అందులో భాగంగా శనివారం నగరంలో గ్రీన్ ఆర్మీ సభ్యులు డిస్కవర్ అనిల్‌కుమర్ ఆధ్వర్యంలో పాత ఊరు మార్కెట్ , నీలిమ, నీలిమా, సర్కిల్ ఒకటవ రోడ్డులోని ప్రజలకు సుమారు 3000 బట్ట సంచులు ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా గ్రీన్ ఆర్మీ సభ్యులు ప్లాస్టిక్ కవర్లో కూరగాయలు తీసుకు వెళ్తున్న ప్రజల నుండి ఆ కవర్లు తీసుకుని... తమ వద్ద ఉన్న బట్ట సంచులను ఉచితంగా అందచేశారు. ప్లాస్టిక్ కవర్ల వాడితే వచ్చే ఆనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

గ్రీన్ ఆర్మీ సభ్యులు ప్రతి కూరగాయల దుకాణం దగ్గర కు వెళ్లి తమ వద్ద ఉన్న బట్ట సంచులను వ్యాపారులకు అందచేసి, అవగాహన కల్పించి ప్రజలకు ఉచితంగా ఈబట్ట సంచులను ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి వ్యాపా రస్తులనుండి విశేష స్పందన లభించడం హర్షినియమని గ్రీన్ ఆర్మీ వ్యవస్థాపకులు అనంతపురం అనిల్ కుమార్ తెలియజేశారు.ఈ వారంలో సుమారు పదివేల సంచులు ఇలా ప్రజలకు ఇవ్వడం జరుగు తుందని, రానున్న వంద రోజుల్లో లక్ష బట్ట సంచులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.

# చై..నా విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలి..

- నిద్రమత్తులోని విద్యాశాఖ అధికారులు - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న చైతన్య నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక గని నాయక్ భవన్ లో ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకులు సమావేశం లో ఓతూరి పరమేష్ మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా చైతన్య నారాయణ విద్యాసంస్థలో విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్య వ్యాపారం ప్రారంభమైంది. 10వ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయకు ముందే చైతన్య పాఠశాలలో నారాయణ పాఠశాలలో విద్యార్థులు మా కళాశాలలోనే చేరాలని ఇంటర్మీడియట్ కు అడ్మిషన్స్ కావాలని చెబుతూ తల్లిదండ్రులపై విద్యార్థులపై మానసికంగా ఒత్తిడికి గురి చేయడం ప్రారంభించారని ఆరోపించారు. విద్యార్థి నుంచి రూ. 5500 అడ్మిషన్ ఫీజు రూపంలో వసూలు చేస్తూ మీకు ఫీజులు తగ్గిస్తాం కళాశాలలో మంచి సదుపాయాలు ఉంటాయి అని చెబుతూ ముందస్తుగా అడ్మిషన్ లు నిర్వహిస్తున్నారు. ఒకవేళ విద్యార్థి గాని లేక తల్లిదండ్రులు గాని ముందస్తు అడ్మిషన్ కు సహకరించకపోతే అలాంటి విద్యార్థులపై తల్లిదండ్రులపై కక్ష సాధింపు చర్యలు పాల్పడుతున్నారు. ఈ సమస్యపై



జిల్లా డీఈఓ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆర్ ఐ ఓ చైతన్య నారాయణ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు దగ్గరికి వెళ్లి వారితోవారి తో మాట్లాడి సమస్యను పరిష్కారం చేయాలని అదే కాకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కళాశాలపై అదేవిధంగా పదో తరగతి విద్యార్థులను అడ్మిషన్ చేసుకోవాలని మానసికంగా ఒత్తిడి గురి చేస్తున్న పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు వై.టి.సి రమేష్, వంశి, తరిమెల గిరి, జిల్లా సహాయ కార్యదర్శి లో వెంకటేష్, సూర్య ప్రకాష్, రజిత, భీమేష్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

- పరిగిలో ప్రత్యేక ఓటర్ చైతన్య కార్యక్రమాలు

**పరిగి మేజర్ న్యూస్ :**ఓటు హక్కు వజ్రాయుధమని, ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎమ్మార్వో హసీనా సుల్తానా పిలుపునిచ్చారు. ఓటు హక్కుపై ప్రజల్లో అవగాహన కలిగించే ఉద్దేశ్యంతో శనివారం పరిగి స్థానిక మండల పరిధిలో అధికారులు మరియు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి కార్యాలయం నుంచి వైయస్సార్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీదేవి ఆర్ ఐ సిద్దేశ్వర గంగాధర మద్దిలేటి అధికారులు పాల్గొన్నారు.ఎమ్మార్వో హసీనా సుల్తానా మాట్లాడుతూ ఈ నెల శని, ఆదివారాలు మండలం లోని అన్ని పోలింగ్ కేంద్రాలలో 53 మంది ఆయా పోలింగ్ కేంద్రాల బూత్ స్థాయి ఎన్నికల సిబ్బంది ఓటర్ నమోదు దరఖాస్తుల స్వీకరించనున్నట్లు తెలిపారు జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. నూతన ఓటరు నమోదు (ఫారం 6) తో పాటు



తప్పుల సవరణ అడ్రస్ మార్పు(ఫారం 8) చనిపోయిన వారి పేర్లు జాబితా నుంచి తొలగింపు కోసం (ఫారం 7) దరఖాస్తులు సైతం ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలం లోని అన్ని గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బాబా జయంతి ఉత్సవాలు విజయవంతం చేయడంలో ప్రముఖ పాత్ర వహించిన జిల్లా ఎస్పీ

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 99వ జయంతోత్సవాల నేపథ్యంలో పోలీసు శాఖ పక్షాన జిల్లా ఎస్పీ వి రత్న తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. ముఖ్యంగా గవర్నర్, మంత్రులు, ఎమ్మెల్యేలు, మొదలైన ప్రముఖుల పర్యటనలు విజయవంతమయ్యేలా ముందస్తు ప్రణాళికతో అధికారుల



ను సమన్వయం చేయడంలో ఎస్పీ కీలకపాత్ర పోషించారు. భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా, ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడం, వీఐపీలు బస చేసిన శ్రీనివాసం, శాంతి భవన్ అతిథి గృహాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. విఐపి లకు ప్రభుత్వాలు అందజేసి స్వాగతం పలకడం మొదలుకొని తిరిగి వారందరూ బయలుదేరేవరకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బందికి తగిన సలహాలు సూచనలు ఇచ్చి, అన్ని ఏర్పాట్లు చేశారు. దేశ విదేశాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి ప్రశాంతి నిలయంకు విచ్చేసిన భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అడుగడుగునా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్, నజీర్, ప్రశాంతి నిలయంలోని శ్రీనివాస అతిథి గృహం వద్ద పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. సేవా కార్యక్రమాలలో పోలీసులు కూడా పాల్గొనడం విశేషం.

## ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా హనుమంతరావు ఎంపిక

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : మాదిగ ఉద్యోగుల సమాఖ్య ( ఎంఈఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అనంతపురం నగరానికి చెందిన ఏ. హనుమంతరావును ఎంపిక చేస్తూ నియామక పత్రాన్ని ఆ సంఘం జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ శనివారం నియామక పత్రం అందచేశారు. హనుమంతురావు వజ్రకరూరు మండలం పిసిపి కొత్తకోట హైస్కూల్లో సైన్స్ టీచర్‌గా పని చేస్తున్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమాల్లో విద్యార్థి దశ నుండి క్రియాశీలకంగా పని చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న పోరాటాల్లో చురుకుగా



పాల్గొన్నారు. హనమంతురావు 20 ఏళ్లుగా ఎంఈఎఫ్ జిల్లా కమిటిల్లో వివిధ హెూదాల్లో పనిచేశారు. సంఘాన్ని అందించిన సేవలను గుర్తిస్తూ ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తనకు అవకాశం కల్పించిన ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు, జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి అనంతపురం జిల్లా ఇన్ ఛార్జ్ బండారు శంకర్‌కు హనుమంతురావు కృతజ్ఞతలు తెలిపారు. తనపై పెట్టిన బాధ్యతకు అనుగుణంగా కష్టపడి పని చేస్తానని, మాదిగ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎంఈఎఫ్ జాతీయ, రాష్ట్ర కమిటీలతో కలిసి కృషి చేస్తానని హనుమంతరావు తెలిపారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటిదిన్నె శ్రీ అంజనేయస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ఉదయం నుంచి ఆలయ శుద్ధి, ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు, అర్చనలు లతోపాటు ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. ధూప దీప నైవేద్యాలు సమర్పించారు, వివిధ ప్రాంతాల నుండి భక్తాదులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని మొక్కలు తీర్చుకోవడం జరిగింది. భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయ ఈవో రవీంద్ర ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతలు ఆలయ అభివృద్ధికి అన్నదాన కార్యక్రమానికి విరాళాలు అందజేశారు.

## మృతి చెందిన సీఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్‌కు స్వగ్రామంలో అంత్యక్రియలు

- వజ్రకరూరు మండలం కొనకొండ్లలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు... కన్నీటి వీడ్కోలు పలికిన స్థానిక పోలీసులు
- జిల్లా ఎస్పీ సంతాపం...
- అంతిమ యాత్రలో పాల్గొని పాడె మోసిన వజ్రకరూరు ఎస్సై

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వజ్రకరూరు మండలం కొనకొండ్లకు చెందిన బి.రమేష్ హైదరాబాద్ మూడవబెటాలియన్ లో సీఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ గాపని చేస్తున్నాడు. ఇతను అనారోగ్యంతో నిన్న హైదరాబాద్ లో చనిపోయారు. స్వగ్రామమైన వజ్రకరూరు మండలం కొనకొండ్లలో ఆయన మృత దేహానికి



అంత్యక్రియలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంతాపం వ్యక్తం చేశారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేపట్టారు. అంతిమ యాత్రలో వజ్రకరూరు ఎస్సై నాగస్వామి పాల్గొని పాడె మోశారు. స్థానిక పోలీసులు కన్నీటి వీడ్కోలు పలికారు. ఇన్స్పెక్టర్ ,.కృష్ణయ్య, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

### అదనంగా ఆధార్ కేంద్రాలను

# ఏర్పాటు చేయాలి

### - భారత విద్యార్థి సమాఖ్య డిమాండ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించే అపార్ కార్డు కోసం ఆధార్ లోని పొరపాట్ల సవరణకు పట్టణంలో మరిన్ని ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్ధార్థ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో అదనంగా ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందించే అపార్ కార్డు పొందాలంటే వారి వివరాలు ఆధార్ తో పాటు పాఠశాల రికార్డుల్లో సక్రమంగా ఉంటే సరిపోతుంది అని గుర్తు చేశారు. కానీ ఆధార్ కార్డు లోని వివరాలకు రికార్డుల్లో నమోదైన వివరాలతో పోల్చితే చాలా తేడాలు ఉండడంతో వాటిని తిరిగి సరిదిద్దుకునే పరిస్థితి నెలకొందన్నారు. దీంతో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చెందుతున్నారని, వాటిని సరిదిద్దేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు అవస్థలు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బడి పిల్లలు, వారి తల్లిదండ్రులు పంచాయితీ కార్యదర్శి, తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తు చేశారు. పట్టణంలో కేవలం రెండు ఆధార్ కేంద్రాలు మాత్రమే అందుబాటులో ఉండడంతో అక్కడ విద్యార్థుల రద్దీ విపరీతంగా ఉందని, దీంతో విద్యార్థులు కేంద్రాల వద్ద పొడిగాపులు కాచే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం మరిన్ని ఆధార నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నట్లు సిద్ధార్థ్ తెలిపారు. విద్యార్థి నాయకులు సంబంధిత వినతి పత్రాన్ని ఉపతహసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు నందు, హిరణ్య, విద్యార్థి నాయకులు సాయి, ప్రవీణ్, చరణ్, మల్లి, శివ, చిరు, నాని, చత్రపతి, ముజిప్, కిరణ్, అనిల్, భాస్కర్, ఆది తదితరులు పాల్గొన్నారు.

### సిఎస్‌డిటి ఆధ్వర్యంలో

# ప్రభుత్వ చౌకధాన్యపు డీలర్ల సమావేశం



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల తహశీల్దార్ కార్యాలయం నందు ప్రభుత్వ చౌక ధాన్యపు డిపో డీలర్ల సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన ప్రభుత్వ చౌక్ ధాన్యపు డీలర్లను ఒక రెండు ఒకరు పరిచయ కార్యక్రమం చేపట్టారు. దాదాపు కూడేరు మండల వ్యాప్తంగా 30దాకా ప్రభుత్వ చౌక ధాన్యపు ఎఫ్‌సి షాపులు ఉన్నట్లు సిఎస్‌డిటి లక్ష్మీదేవి తెలిపారు. ఈ సందర్భంగా నూతన డీలర్ల ఉద్దేశించి మాట్లాడుతూ ఎఫ్‌సి షాప్ యందు ధరలు పట్టిక ఉండాలని, సరసమైన ధరలకు 15 రోజులపాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని, ఒక్క రోజుకు 150కార్డులు దాకా లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని, ఉదయం 6 గంటల నుండి ప్రజలకు అందుబాటులోనే రేషన్ పంపిణీ చేయాలని, ప్రతి ఒక్కరూ రేషన్ దుకాణం షాప్ నెంబర్ తో కలిపి గ్రామము మండలము బోర్డు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. సమావేశం అనంతరం 30 మంది డీలర్లు సమావేశమై నూతన ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత మండల వ్యాప్తంగా డీలర్ల సంఘమును ఏర్పాటు చేసుకోవడం జరిగింది, డీర్ల సంఘం అధ్యక్షునిగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంఎం హల్లి రాజు ఏకగ్రీవంగా డీలర్ల సంఘం మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నారు, అలాగే ఉపాధ్యక్షులుగా అంతరగంగ గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకులు బోయ చంద్రన్న ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డీలర్ సంఘం అధ్యక్షులు రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడుకు ఉరవకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర వాణిజ్య పన్నుల ఆర్థిక శాఖ మంత్రి, పయ్యావుల కేశవకు, ఉరవకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పయ్యావుల శ్రీనివాసులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. నూతన డీలర్లుగా మమ్ములను ఎన్నిక చేసిన పయ్యావుల సోదరులకు రుణపడి ఉంటామని భవిష్యత్తులో ప్రజలకు అందుబాటులో ఉంటూ, రాష్ట్ర ప్రభుత్వం చౌక ధాన్యపు డిపోలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ప్రతి ఒక్కటి రేషన్ కార్డ్ లబ్ధిదారులకు అనునిత్యం అందుబాటులో ఉండి వాటిని పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నూతన డీలర్లు పాల్గొన్నారు.

### తమ్మయ్యదొడ్డిలో నూతన విలువలబడి ప్రారంభం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పి పంచాయతీ పరిధిలోని తమ్మయ్యదొడ్డి గ్రామంలో శనివారం నూతన విలువలబడి ప్రారంభించినట్లు సమాజకాంతి చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ రఘువీరా తెలిపారు. మండల వ్యాప్తంగా పర్యావరణమే లక్ష్యంగా పనిచేస్తూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్ట్ మండల వ్యాప్తంగా 20 గ్రామాల్లో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యార్థి దశ నుండి గెలవలతో కూడా చదువును అందించేందుకు విలువల బడులు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే తమ్మయ్యదొడ్డి గ్రామంలో నూతన విలువల బడిని శనివారం సాయంత్రం ప్రారంభించారు. అత్యంత వెనుకబడిన ప్రాంతమైన తమ్మయ్యదొడ్డి గ్రామానికి బస్సుసౌకర్యం లేకపోయినా గ్రామంలో విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు గ్రామ ప్రజలు ఐక్యంగా ఆడ,మగ తేడా లేకుండా పిల్లలను మంచి చదువులు చదివించేందుకు కృషి చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాలకు వెళుతున్న విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించేందుకు సామాజిక క్రాంతిచారిటబుల్ ట్రస్ట్ విలువలబడిని ఏర్పాటు చేయడం పట్ల గ్రామప్రజలు సంతోషించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు జయరాములు, సుబ్బరామప్ప, కృష్ణమూర్తి, రేవన్న, సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్లు శ్రీకాంత్, దిలీప్ కుమార్ గ్రామ ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు న్యాయవాదుల కృతజ్ఞతలు




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** కర్నూలులో నందు హైకోర్టు బెంచ్ ను ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బి ఎస్. కృష్ణారెడ్డి, మరియు న్యాయవాదులు గుంతకల్ కోర్ట్ ఆవరణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయం నందు చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు బెంచ్ తో పాటు మానవ హక్కుల కమిషన్, లోకాయుక్త సంస్థను, కర్నూల్ లోనే కొనసాగిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు క్యాబినెట్ మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీగవర్నమెంట్ ప్లీడర్ లక్ష్మన్న, సీనియర్ న్యాయవాదులు రజాబ్ వలి, ఎంజి భాస్కర్ గౌడ్, ఆర్ బడే సాబ్, పత్తికొండ నాగరాజు తదితరులు న్యాయవాదులు సంబరాలు జరుపుకొని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఈ నెల 26న జరిగే మహాధర్నాకు కదలి రండి - రైతు సంఘం



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రము నందు ఓ ప్రైవేటు భవనం నందు శనివారం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చిన్నప్ప యాదవ్, ఆధ్వర్యంలో నాయకులతో ప్రత్యేక రౌండ్ టేబుల్ సమావేశము ఏర్పాటు చేశారు. జిల్లావ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు రంగయ్య పాల్గొన్నారు. దేశానికి అన్నం పెట్టేది రైతులని, సర్వసంపదలు సృష్టించేది వారేనని వక్తలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ రైతన్న లకు క్షమాపణ చెప్పి మూడు నల్ల వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకుని ఉద్యమ సమయంలో రైతులు లేవ నెత్తిన ముఖ్యమైన డిమాండ్లను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు, వాటిని తుంగలో తొక్కి రెండు సంవత్సరాలు అవుతున్న ప్రధానమంత్రి నోరు కదపడం లేదన్నారు. కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం గత 10సంవత్సరాలుగా కార్పొరేట్లకు 19.28 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసి పన్నుల రాయితీతో ప్రోత్సహకాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి కార్పొరేట్ రంగానికి దోచిపెట్టిందన్నారు. 2023 సంవత్సరం ఖరీఫ్, రబీలో నష్టపోయిన పంటలకు పంట నష్టపరిహారము పంటల బీమా చెల్లించాలన్నారు. తదితర సమస్యలను డిమాండ్ చేస్తూ వాటి పరిష్కారం కొరకు ఈనెల 26 తేదీన అనంతపురం నందు జరుగు ర్యాలీ, కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో రైతులు, రైతు కూలీలు ,కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు. యాడికి సీపీఐ మండల కార్యదర్శి తాడిపత్రి తాలూకా రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ, ఓబిరెడ్డి, రైతు సంఘము సీనీయర్ నాయకులు నీలూరి లక్ష్మయ్య, శ్రీరాములు, నారాయణ స్వామి, ఏఐఎస్ఎఫ్ తాడిపత్రి నీయోజకవర్గ కార్యదర్శి నరసింహా, రాకేశ్, నాయకులు వడ్డేరాముడు, కుళ్ళాయిరెడ్డి, వపోలారంగస్వామి,శివన్న, అల్లాబకాష్, శేషుగోపాల్, వెంకటస్వామి, అంజినేయిలు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల భవిష్కత్తు కోసం.. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తా

#### టిడిపి మహిళా నాయకురాలు పర్వీన్ బాను

#### కదిరిలో ఏఐఎస్పి జిల్లా మహాసభలు




**కదిరి, మేజర్ న్యూస్:** జిల్లాలోని విద్యార్థుల సమస్యలను పరిష్కారానికి కృషి చేయడంతో పాటు.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేస్తానని టిడిపి మహిళా నాయకురాలు పర్వీన్ భాను అన్నారు. కదిరి పట్టణంలో ఏఐఎస్పి జిల్లా మహాసభలు శనివారం ప్రారంభం కాక కార్యక్రమానికి పర్వీన్ భానుతోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహ హాజరయ్యారు. కదిరి మైనార్టీ గురుకుల పాఠశాలను వెంటనే ప్రారంభించాలని, కదిరి బిసి బాలుర బాలికల వసతి గృహాలకు సొంత భవనాలు లేక అనేక ఇబ్బందులు విద్యార్థులు ఎదుర్కొంటున్నారని పవనాల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని, నల్లచెరువు తనకల్లు గండ్లపెంట, ఎన్ పి కుంట, తలుపుల మండలాల్లో పూర్తయిన భవనాలను ప్రారంభించాలని నియోజకవర్గంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో మొదటి రోజు మా సభలో తీర్మానం చేసినట్లు నాయకులుతెలిపారు. అనంతరం టిడిపి మహిళ నాయ కురాలు మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల సమస్యలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని, అలాగే కదిలి నియోజక వర్గంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి విద్యార్థుల పడుతున్న ఇబ్బందులను వారి సమస్యల పట్ల వివ రించి పరిష్కా రానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ప్రదీప్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వి, నియోజకవర్గ నాయకులు రాకేష్, అభి,సాయికుమార్, యశ్వంత్ తో పాటు నాయకులు, విద్యా ర్థులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

### మడకశిర 11 వ వార్డులో

# దాహం.. దాహం..



**మడకశిర మేజర్ న్యూస్:** మడకశిర పట్టణంలోని ముత్యాలమ్మ వీధి 11వ వార్డులో 16 రోజుల నుండి నీరు రావడంలేదని ముత్యాలమ్మ వీధి మొత్తం నీటి సమస్య ఎదుర్కొంటున్నామని ఇదే విషయాన్ని రెండు మూడుసార్లు మునిసిపల్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.కానీ మున్సిపల్ అధికారులు స్పందించలేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మాకు ఉన్న నీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. మున్సిపల్ కమిషనర్ మాకు త్వరలోనే పరిష్కారం చూపాలని కోరుకుంటున్నాం అంటూ అక్కడి స్థానికులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిరంజీవి,పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ మడకశిర నియోజకవర్గం అధ్యక్షులు జనసేన నాయకులు కేఎస్ వెంకటేష్ గుప్తా,మరియు లక్ష్మీనారా యణ, వెంకటేష్,భూతప్ప, రేష్మ, ఉమాదేవి, పార్వతమ్మ, తదితరులు.

# ఆధార్ కేంద్రాల్లో దోపిడీని అరికట్టే వారే లేరా?

## సామాన్య ప్రజలతో అడ్డుగోలుగా అధిక రుసుము వసూలు చేస్తున్నారు

### రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** ఆధార్ కేంద్రాలలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సంఘం కార్యదర్శి గడుగు సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇటీవల ఆధార్ కేంద్రాలలో డేట్ అఫ్ బర్త్ మార్పు, అడ్రస్ మార్పు మొబైల్ నెంబర్ అప్డేట్ చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున ఆధార్ కేంద్రం వద్దకి ప్రజలు వెళ్తూ నరకయాతన అనుభవిస్తున్నారు. పలుమార్గులు ఆధార్ మార్పుల కోసం దరఖాస్తు చేసుకున్న పరిష్కారం జరగడం లేదు. దీంతో సామాన్య ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని ఆధార్ అప్డేటెడ్ రుసుము అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. కేవలం రూ.50లు సర్వీసు చార్జీ తీసుకోవాల్సి ఉండగా రూ.250ల నుండి రూ.500ల వరకు డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇది ఏమని అడిగితే నీకు ఇష్టం వచ్చిన చోట ఫిర్యాదు చేసుకోపో అంటూ ఆధార్ మార్పు కోసం వచ్చిన సామాన్య ప్రజలపై ఆధార్ కేంద్రం నిర్వాహకులు దుర్భాషలాడడమే కాకుండా భౌతిక దాడులకు దిగుతున్నారు. ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో సామాన్య ప్రజలు ఆధార్ కేంద్ర నిర్వాహకులు అడిగినంత డబ్బు ముట్ట చెప్పాల్సిన పరిస్థితి నెలకొంది. పుట్టపర్తి పట్టణంలో బిఎస్ఎన్ఎల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్ర నిర్వాహకుడు పెద్ద ఎత్తున సామాన్య ప్రజల నుంచి డబ్బులు దండుకుంటున్నాడు. తక్షణమే ఆధార్ కేంద్రాన్ని సమగ్ర విచారణ నిర్వహించి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆధార్ కేంద్రంలో సేవా రుసుముల పట్టిక, కంప్లైంట్ సెల్ నెంబరు, ఏర్పాటు చేయాలి. జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో ఉండే మీసేవ కేంద్రాలు , సిఎంసి సెంటర్స్, ఆధార్ కేంద్రాలు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అధిక రుసుముసూలు చేసే కేంద్రాలను తక్షణమే రద్దు చేయాలన్నారు. లేకపోతే వినియోగదారుల తరపున ముఖ్యమంత్రి దృష్టికి సమస్య తీసుకెళ్తామని ఆయన హెచ్చరించారు.

## కొనసాగుతున్న కేబుల్ చోరీలు



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల ఇప్పటిది దైవాలమడుగు గ్రామానికి చెందిన రైతుల పంట పొలాలలోని బోరు బావులు అందులోని కేబుల్ వైరును దొంగలు చోరీ చేస్తున్నట్లు ప్రస్తుతం నలుగురు రైతులకు సంబంధించి ఈ విధంగా చోరీ జరిగినట్లు ఆ గ్రామ రైతులు వాపోయారు. శుక్రవారం రాత్రి కూడా ఈ చోరీ జరిగినట్లు ఆ గ్రామానికి చెందిన జయప్ప నాయుడు తెలిపారు. దైవాలమడుగు నుండి కృష్టిపాడు గ్రామానికి వెళ్లే రహదారి యందు తమ తోటలు ఉన్నాయని, రాత్రి వేళలో తాము వెళ్లలేమని, దీనిని అధమగా చూసుకొని దొంగలు తమ గ్రామానికి చెందిన పలువురు రైతుల కేబుల్ వైరును చోరీ చేస్తున్నట్లు ఆ రైతు వాపోయాడు. పోలీసులు ఈ రైతులకు సంబందించి పంట పొలాలపై శ్రద్ధ కనబరచి, పోలీసులు గస్తీ పెంచాలని పలువురు రైతులు పత్రికా ముఖంగా కోరారు.

## గ్రామపంచాయతీ సిబ్బందిని పెంచండి

### - సర్పంచ్ పండు అనురాధ



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి గ్రామపంచాయతీ యందు తగిన సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నట్లు, పంచాయతీ సిబ్బందిని పెంచి గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరించవలసినదిగా శనివారం యాడికి సర్పంచ్ పండు అనురాధ జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడును కోరారు. ఈ మధ్యకాలంలో ఇద్దరు బిల్లు కలెక్టరు, ఒక స్వీపర్ తమ గ్రామ పంచాయతీ నుండి బదిలీ అయినట్లు, ఆ స్థానంలో నూతన సిబ్బందితో పాటు మేజర్ పంచాయతీకి ఉండవలసిన సిబ్బంది ఉండేలా తగు చర్యలు చేపట్టాల్సిందిగా ఆమె కోరారు. పంచాయతీ తీర్మానాన్ని ఏర్పాటు చేసి తమకు పంపిస్తే సానుకూలంగా స్పందిస్తామని నాగరాజు నాయుడు తెలిపారు. సర్పంచుతో పాటు, ఇన్ఛార్జ ఇఓ లక్ష్మేంద్ర కుమార్, శ్రీరాములు పాల్గొన్నారు.

## బాలయ్యకు ఘన స్వాగతం పలికిన కూటమి నాయకులు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురానికి విచ్చేస్తున్న సందర్భంగా టోల్గేట్ వద్ద కూటమి నాయకులు బాలయ్య బాబుకు ఘన స్వాగతం పలికారు. అదేవిదంగా బేకరీ గంగాధర కు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. మండల టీడీపీ కన్వీనర్ రంగారెడ్డి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బేకరీ గంగాధర్, నందీశప్ప, ఎస్సీ యువనాయకత్వం జనసేన మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్, వెంకటరమణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సప్తగిరి కళాశాలలో ఘనంగా వెల్కమ్ కార్యక్రమం



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని సప్తగిరి కళాశాలలో ఎంబిఏ మరియు ఎంసిఏ ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణ రెడ్డి ఆద్వర్యంలో సీనియర్ విద్యార్థులు శనివారం జూనియర్ విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. ఇందులో భాగంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు స్కిల్స్, అకాడమిక్స్ మరియు ఉద్యగాల అవకాశాలు గురించి అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు కొన్ని బిజినెస్ యాక్టివిటీస్ స్పోర్ట్స్ నిర్వహించి ఇందులో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శివశంకర రెడ్డి, సప్తగిరి కళాశాల ఏఓ గంగిరెడ్డి మరియు అధ్యాపక అధ్యపాకేతర బృందం పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక దుర్గ పాపనాసిశ్వర వీరభద్ర స్వామి ఆలయము ముందు ఓటర్ల నమోదు ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం కాలేజీ మరియు హై స్కూల్ విద్యార్థులకు నేటి యువత నేటి ఓటరర్లు దేశప్రగతికి మెట్టు అనే విధానంతో అనే అవగాహన కల్పిస్తూ స్థానిక ఎమ్మార్వో తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట రంగోలి ద్వారా యువతకు అవగాహన కల్పించే విధంగా రంగోలి కార్యక్రమాన్ని ఎంతో అందంగా వేసి ఆకర్షించే విధంగా రంగోలి వేయించారు. సౌజన్య లక్ష్మి మాట్లాడుతూ రేపు ఎల్లుండి హిందూపురం నియోజకవర్గం 157 సంబంధించి ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. సందర్భంగా మండల పరిధిలోని ప్రజలు తమ ఓటును నమోదు చేసుకొని, అందుకు అనుగుణంగా అందరూ బిఎల్వోలు వారి వారి పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటారని తెలియజేశారు. నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఓటర్ నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారాజు, ఎంఈఓ, నాగరాజు నాయక్, ఏపీఎం జై చంద్ర మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పలు పథకాలపై అవగాహన సదస్సు

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డు మోడల్ కాలనీ నందు వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి , అధ్యక్షతన వార్డులోని ప్రజలకు పీఎం స్వానిధి పతకం మరియు పోస్ట్ ఆఫీస్ ద్వారా మహిళలకు అందుతున్న ఎన్నో పథకాలకు సంబంధించి అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అంజలి మాట్లాడుతూ మన భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్రంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేస్తుంది. అందులో భాగంగా పీఎం స్వానిధి పథకం ద్వారా మహిళలకు ఎంతో మేలు చేకూరుతుందని తెలియజేశారు. పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రజలకు అందుతున్న పథకాల గురించి వివరించడానికి స్థాని పోస్ట్ ఆఫీస్ మేనేజర్ మార్కండేయ మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ ద్వారా అందుతున్న అనేక సేవలను వినియోగించుకోవాలని ఇన్సూరెన్స్ పాలసీలు అతి తక్కువ ధరలో ఉన్నాయని వాటిని కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి, మెప్మా సి ఓ తోసిఫ్, నర్మదా, ఆర్ పి లు అలివేలు, నాగలక్ష్మి, సచివాలయ సిబ్బంది, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ఆర్డిటి ఆసుపత్రిలో బాలింత మృతి



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రి నందు శనివారం రాత్రి గుండెపోటుతో బాలింత శారద మృతి చెందినది మృతురాలు బంధువులు తెలిపిన వివరాల మేరకు బెలుగుప్ప మండల కేంద్రానికి చెందిన ఆంజనేయులు అతని భార్య శారద దంపతులు జీవనోపాధి కోసం అనంతపురం నగరం వచ్చి నివాసం ఉంటున్నారు. శారద రెండో కానుపు కోసం 20వ తేదీన బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రిలో చేరారు. శనివారం మధ్యాహ్నం నొప్పులు రావడతో వైద్యులు సిజరింగ చేసి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఆ సమయంలో శారదకు గుండెపోటు రావటంతో వైద్యులు సిపిఆర్ చేసి బ్రతికించి ఐసియుకి మార్చి వైద్యుల పర్యవేక్షణలో వైద్యం అందిస్తుండగా మరోసారి గుండెపోటు రావటంతో బాలింత శారద మృతి చెందింది. విషయం తెలుసుకున్న మృతురాలి బంధువులు బోరున విలపించారు.

## నేడు మున్సిపల్ కార్యాలయంలో వ్యాపారస్తుల సమావేశం

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణం లోని మున్సిపల్ కార్యాలయంలో నేడు ఆదివా రం వ్యాపారస్తుల సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పట్టణంలోని కిరాణా షాపులు, మండి మర్చం ట్, సూపర్ మార్కెట్లు తదితర వ్యాపారస్తులు తప్పక హాజరు కావాలని ఆయన తెలిపారు. ఈ సమావేశం సాయంత్రం 4 గం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలి

### – జిల్లా కలెక్టర్‌కు ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు నెరమెట్ల ఎల్లన్న విజ్ఞప్తి



అనంతపురము మేజర్ న్యూస్ : గార్లదిన్నె మండలంలో వ్యవసాయ కూలీల ప్రయాణిస్తున్న ఆటోను ఆర్టీసి బస్సు ఢీ కొన్న ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమర్‌ను జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు నెరమెట్ల ఎల్లన్న విజ్ఞప్తి చేశారు. సర్వజన ఆస్పత్రికి తరలించిన రోడ్డు ప్రమాద మృతులను, గాయపడిన కూలీలను కలెక్టర్ పరామర్శించి బాధితు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో నెరమెట్ల యల్లన్న మాట్లాడుతూ అందరూ గ్రామీణ నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలే అని, రోడ్డు ప్రమాదంలో అకస్మిక మృతితో వారి కుటుంబాలు తీరని శోకంలో మునిగిపోయాయని, ఇంటి పెద్ద దిక్కు కోల్పోయారని కలెక్టర్‌కు వివరించారు. మృతుల కుటుంబాలకు రూ.20లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాద భీమా, ఆధార్‌కార్డుతో సంబంధం లేకుండా ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఆర్టీసిలో ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగ రామాంజనేయులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా కార్యక్రమం

### – ఎంఈఓ రమణప్ప



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు, చెట్ల ప్రాముఖ్యతను విద్యార్థులు గుర్తించేలా వారి భాగస్వామ్యంతో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా కార్యక్రమాలు చేపట్టినట్లు ఎంఈఓ– 2 రమణప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అటవీ క్షీణత వలన మానవాళి ఎదుర్కొనే దుష్పరిణామాలను, మొక్కల పెంపకం వలన కలిగే ఉపయోగాలు విద్యార్థులకు వివరించారు. మండల వ్యాప్తంగా గల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ బీడు భూ ములలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామన్నారు. మండలంలో సుమారు 7000 మంది వరకు విద్యార్థులు ఉన్నారని, ఒక్కొక్క విద్యార్థి పేరిట ఒకో మొక్క నాటించడం జరుగుతుందన్నారు. నాటిన మొక్కలను సంబంధిత విద్యార్థి సంరక్షించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో భాగంగా శనివారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల సహకారం తో మొక్కలు నాటామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ అధికారులు చంద్రకళ, గిరిధర్, ఎంఈఓ– 1 వేమన నారాయణ, ఉపాధ్యాయులు పర్వీన్, అర్చన, శిల్పా, సిఆర్ఎం టి.నారాయణ స్వామి, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంప్యూటర్ విద్య అవసరం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానంతో భవిష్యత్తులో మెరుగైన అవకాశాలు లభిస్తాయని, ప్రతి విద్యార్థి కంప్యూటర్ పై అవగాహన పెంచు కోవాలని కొండకమర్ల జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూవిద్యార్థులకు కంప్యూటర్ పరి జ్ఞానంతో భవిష్యత్తు లో మెరుగైన అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రతి విద్యార్థి కూడ కంప్యూటర్ పై అవగాహన పెంచు కోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్రీజం ఒకేషనల్ ట్రైనర్ స్వర్ణలత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నేడు ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దూపకుంట్ల శబరి వరప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన స్థానిక కళ్యాణ మండపంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ప్రజా ప్రతినిధులు కుల బాంధవులు పెద్ద ఎత్తున హాజరవుతారని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## 25న మారుతీ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణోత్సవం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం మారుతి నగర్ 80 ఫీట్ రోడ్డు ఎక్స్టెన్షన్ లో శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవాలయం లో కార్తీక మాస నాలుగవ సోమవారం పర్వదినాన సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ప్రదోషకాల సమయములో రుద్రాభిషేకము, శివపార్వతుల కల్యాణోత్సవము నిర్వహిస్తున్నట్లు ఆలయ రుత్వికులు తెలిపారు. కళ్యాణోత్సవానికి భక్తులు వచ్చి కళ్యాణాన్ని వీక్షించ అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని దేవాలయ కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో నూతన శివపార్వతుల విగ్రహ దాతలు చింతకుంట వసంత హరినాద్ రెడ్డి రాత్రి అన్నదానం నిర్వహించువారు సూర్యనారాయణ ( ఎల్ఐసి), సీనియర్ పాత్రికేయుడు పివి మురళి రాయల్ పాల్గొననున్నారు. కావున భక్తులందరూ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని శివపార్వతులు, అయ్యప్ప స్వామి వారి అనుగ్రహం పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.





## ఆత్మకూరు మండలంలో డిపిఓ ఆకస్మిక తనిఖీలు

### బయోమెట్రిక్ అటెండెన్స్ పట్ల తీవ్ర అసంతృప్తి..

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పంచాయతీ అధికారి టి నాగరాజ నాయుడు శనివారం ఆత్మకూరు మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. స్వర్ణ పంచాయతీ పోర్టల్ లో ఇంటి పన్ను వివరాలు కంప్యూటరీకరణ, సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ పరిశీలించారు. సచివాలయం సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ పట్ల డిపిఓ అసంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ విధానంలో అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రజా సమస్యలు ఫిర్యాదులు పరిష్కారాలు లో భాగంగా ఆత్మకూరు మేజర్ పంచాయతీలో పలుచోట్ల డ్రైనేజీ సమస్యకు సంబంధించి ఎంపీడీవో, తహసిల్దార్ తో చర్చించి, నీటి ప్రవాహ దానికి సంబంధించి సర్వేయర్ తో మాట్లాడారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈవో పి ఆర్ ఆర్ డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## 25న అహుడా చైర్మన్ టిసి వరుణ్ ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిరండి..

### – జనసేన నగర కార్యదర్శులు వల్లం శెట్టి రమణ, లాల్ స్వామి రాయల్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఈనెల 25వ తేదీన అనంతపురం జిల్లా కేంద్రంలోని అహుడ కార్యాలయంలో అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా టి సి వరుణ్ చేయనున్న ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని జనసేన నగర కార్యదర్శులు వల్లంశెట్టి రమణ, లాల్ స్వామి రాయల్ లు పిలుపునిచ్చారు. నగర అధ్యక్షులు బాబురావు సూచనల మేరకు అనంతపురం తపోవనం నారాయణపురం నుండి లాల్ స్వామి, వల్లం శెట్టి రమణ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు తరలిరానున్నారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో టీసీ వరుణ్ ప్రమాణ స్వీకారం చేయనున్న ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## ఎస్సీ, ఎస్టీ కాలనీలకు స్మశానవాటికలకు స్థలాలు కేటాయించాలి

### – జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ కాలనీలకు స్మశాన వాటికల కోసం స్థలాలు కేటాయించి.. మౌళిక సదుపాయాలు కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణ్ శర్మకు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ సభ్యులు బీసీఆర్ దాస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బీసీఆర్ దాస్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా ఎస్సీ,ఎస్టీలు చనిపోతే గ్రామాల్లో కనీసం వారి శవాలను పూడ్చుకోవడానికి 6 అడుగుల స్థలం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అనేక సంవత్సరాలుగా అనేక మంది కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు ఈ సమస్యపై విన్నవించిన శాశ్వత పరిష్కారం దొరకలేదని తెలియజేశారు. జిల్లాలో 413 ఎస్సీ,ఎస్టీ గ్రామాలు ఉన్నా, జిల్లా పరిషత్ ద్వారా వివరాలు తీసుకొని జిల్లా వ్యాప్తంగా తిరిగి ఇప్పటివరకు 92 గ్రామాలలో స్మశానాలకు స్థలాలు ఉన్న అందులో చాలా వరకు స్థలాలు అన్యాక్రాంతమయ్యాయని, న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్‌ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎన్ఎన్ కుంట సూరి ,జే సీ శేఖర్, దొడ్డప్ప సప్లయర్ శివ, జ్యోతి ఆర్ట్స్ రాము ఉన్నారు.



# బాబా జీవితమే సమస్త మానవాళికి సందేశం : డిఆర్ఓ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జీవన విధానమే సమస్త మానవాళికి ఆచరణీయం మరియు సందేశం అని డి.ఆర్.ఓ మలోల అన్నారు. సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈరోజు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 99వ జన్మదినం పురస్కరించుకొని ఈ నెల నుండి వచ్చే సంవత్సరం నవంబర్ 23వరకు శాతప్ది జయంతి సందర్భంగా 100 సేవ కార్యక్రమాలు చేయదలచరు అందుకు సంబందించిన పోస్టర్ ను ఈరోజు డి.ఆర్.ఓ ఛాంబర్ లో ఆవిష్కరించారు. భగవంతుడు అనేవాడు కేవలం మహిమలను చూపడమే కాకుండా సమాజానికి సేవ చేయాలనీ ఈ సేవా కార్యక్రమల ద్వారానే దాదాపు 186 దేశాలలోని భక్తులకు ఆరాధ్యదైవం అయినారు అని లక్షలాది మందికి విద్యాదానం చేయడమే కాకుండా కోట్లాది మందికి దాహం తీర్చి అపర భగిరతిగా లక్షలాది మందికి ఉచిత వైద్య%శీ% అందించి అపర దన్వరితంగా ప్రఖ్యాతి గాంచారు అని ప్రతి మనిషిలోను భగవంతుడు ఉన్నారు. అది తను గుర్తుంచుకున్నాను కాబట్టే భగవంతున్ని అయ్యానని సమాజంలో అందరిపట్ల ప్రేమతత్వంతో మెలగాలి అని ఆయన కోరారు. సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు తాగు నీరు అందించడం తో పాటు సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి ని




ప్రారంభించి పేద వారికి ఉచితంగా వైద్యం,విద్య అందించిన శ్రీ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా స్ఫూర్తి తో మేము సాయి ట్రస్ట్ ద్వార 100 సేవ కార్యక్రమాలు చేయదలచామని ఆయన తెలిపారు.

వివిధ ప్రాంతాలలో నిర్వహించిన నారాయణ సేవకు తపోవనం సత్యసాయి కన్వినర్ రఘునాథ్ ,విజయలక్ష్మి శాస్త్రి, ఆర్థిక సాయం అందించగా సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయ సాయి కుమార్, నారాయణ నాయక్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నగర వీధులను శుభ్రం చేయడానికి కనీసం పరకలు కూడా ఇవ్వలేరా?

## – చెట్ల ఆకులతో రోడ్లను శుభ్రం చేస్తూ వినూత్న నిరసన తెలిపి మున్సిపల్ కార్మికులు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగర వీధులను శుభ్రం చేయడానికి కనీసం పరకలు కూడా ఇవ్వలేని నగర పాలక పాలకవర్గం, అధికారుల వైఖరిని నిరసిస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు శనివారం నగరంలో చెట్ల ఆకులతో వీధులను శుభ్రం చేశారు. పాతవూరులోని గాంధీ బజార్‌లో చెట్ల ఆకులతో మున్సిపల్స్ యూనియన్ నాయకులు, కార్మికులను వీధులను శుభ్రం చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ మాట్లాడుతూ నగర పాలక సంస్థలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతూ చేయని పనులకు కూడా లక్షల రుపాయలు బిల్లులు చేసుకుంటున్నారని, ప్రజలు రోగ్యాలు పాలవకుండా నగరాన్ని సుభ్రంగా ఉంచుతున్న కార్మికులకు సంబంధించిన పనిముట్లు తెప్పించడానికి మాత్రం అధికారులు,పాలక వర్గం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని



ధ్వజమెత్తారు. నెలల తరబడి కనీసం పరకలు కూడా ఇవ్వని నగర పాలక సంస్థ ఇప్పటికైనా మొద్దునిద్ర నుండి మేల్కొని కార్మికులకు పనిముట్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,సమితి సభ్యులు నాగేంద్ర బాబు, తిరుమలయ్య,దేవమ్మ,ఎర్రప్ప,నాయకులు మాధవయ్య,రామాంజి,కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 25న చలో కలెక్టరేట్ ర్యాలీని జయప్రదం చేయండి..

**– .బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ బాబు**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనగణనలతో పాటే సమగ్ర కుల గణన జరపాలని డిమాండ్ చేస్తూ.. ఈనెల 25వ తేదీ సోమవారం స్థానిక సంగమేష్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు చేపట్టే భారీ ర్యాలీకి పెద్ద ఎత్తున బీసీలు తరలివచ్చి జయప్రదం చేయాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు భాస్కర్ బాబు పిలుపునిచ్చారు. శనివారం ఆ సంఘం కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించాలనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. జనగణనలతో పాటే కులగణన జరపాలని, ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న ప్రధాన డిమాండ్ తో ర్యాలీ కార్యక్రమం



చేపట్టామన్నారు. కావున ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ నాయకులు, మేధావులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు సురేంద్ర, విష్ణువర్ధన్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కేశవకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న సెల్ అధ్యక్షులు కొంకల్లు కృష్ణ మూర్తి

**గుడిబండ మండలం న్యూస్:** మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.ఆదేశాల



మేరకు కొంకల్లు గ్రామ పంచాయతీలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సెల్ అధ్యక్షులు డాక్టర్ కొంకల్లు కృష్ణమూర్తి. బూత్ కన్వీనర్ నాగరాజు మరియు స్థానిక నాయకులతో కలిసి టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు చేసుకున్న కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ వ్యక్తికి ఇన్సూరెన్స్ రెండు లక్షలు నుండి ఐదు లక్షల వరకు వర్తిస్తుంది మరియు మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు పార్టీ తరపున అందజేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మురళి బాబు మరియు టిడిపి నాయకులు నరసింహప్ప భోజన్న నరసింహామూర్తి శివన్న ఓబన్న పుట్టప్ప తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఆకుల బాబు

నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల టిడిపి నాయకుడు ఆకుల విజయకుమార్ (బాబు) అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అమరావతిలో టిడిపి జాతీయ కార్యదర్శి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలియజేశారు.ఆయనతో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, హెూంమంత్రి వంగలపూడి అనిత వివిధ శాఖల మంత్రులను ఆయన మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, టిడిపి యువ నాయకులు పరిటాల శ్రీరామ్ పలువురు ఎమ్మెల్యేలు, టిడిపి నాయకులను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలియజేశారు. నార్పల మండల సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎమ్మెల్యే తో కలిసి సంబంధిత మంత్రులకు వినతి పత్రలు అందజేశామన్నారు. ఆయనతో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సత్యసాయి బాబా పుట్టినరోజు వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో పాండురంగ నగర్ లోని సాయి మందిరంలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సత్య సాయి బాబా వారి 99వ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో మహానగర సంకీర్తన, సత్యసాయి సహస్రనామ నామ పూజ, వేదప ఠణము, నామ సంకీర్తన, 99 నైవేద్యముల నివేదన, మధ్యాహ్నం అన్న ప్రసాద కార్యక్రమం.సాయి భక్తి భజనల పాటలతో ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సాయంత్రం సాయి భక్తి భజన పాటలతో భక్తులు సత్య సాయి బాబా చిత్రపటానికి వివిధ రకాల పూలతో ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించి అనంతరం చిన్నారుల చేత కేక్ కటింగ్ నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి కమిటీ వారు, పట్టణ ప్రజలు సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను కలిసిన కూటమి కౌన్సిలర్లు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఒకరోజు హిందూపురం పర్యటనలో భాగంగా పార్టీ సీనియర్ నాయకులు మణేసముద్రం అశ్వత్ రెడ్డి కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా చౌడేశ్వరి కాలనీ ఎమ్మెల్యే కార్యాలయంలో కూటమి మున్సిపల్ కౌన్సిలర్లు కలిశారు. ఆయనను కలిసేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పుష్ప మాలలు, బొకేలు, దుషాలువాలతో ఘన సన్మానం చేశారు.



## బాధిత కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని రైతుసంఘం నాయకులు డిమాండ్



శింగనమల,మేజర్ న్యూస్ :అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని గార్లదిన్నె మండలంలోని తిమ్మంపేట గ్రామంలో వ్యవసాయ పనులు ముగించు కొని తిరిగి వస్తుండగా తలగాసిపల్లి సమీపంలోని బైపాస్ దగ్గర పుట్లూరు మండలం వెల్లుట్లకు చెందిన వ్యవసాయ కూలీల ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న 13 మందిలో ఎడుగురు కూలీలు మృతి చెందడం బాధకరమని శింగనమల మండల రైతు సంఘం నాయకులు కోరే శ్రీనివాసులు యాదవ్ , ఇరువెందుల కొండారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోలో మొత్తం 13మంది కూలీలు ప్రయాణిస్తుండగా వారిలో 7 మంది వ్యవసాయ కూలీలు మృతి చెందడం బాధకరమని అన్నారు.మృతి చెందిన ప్రతి కూలీ కుటుంబానికి 25 లక్షలు నష్టపరహారం చెల్లించి ప్రతి కుటుంబానికి మూడు ఎకరాలు సాగుభూమి అందివ్వాలని డిమాండ్ చేశారు.ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొని మృతిచెందిన ఏడు కుటుంబాల బాధ్యత ప్రభుత్వం తీసుకొని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు పనులు లేక పనులకు వలసలు పోతూ ప్రతిరోజు ఎక్కడో ఒకచోట ప్రమాదాలలో కూలీలు మృతి చెందుతున్నారని,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులు, కూలీల కోసం సమగ్రమైన చట్టం చేసి స్థానికంగా పనులు కల్పించి పనికి తగ్గ వేతనాలు అందివ్వాలని డిమాండ్ చేశారు.50 సంవత్సరాల దాటిన వ్యవసాయ కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

## నల్లమాడలో భగవాన్ సత్య సాయిబాబా జయంతి ఉత్సవాలు



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన నల్లమాడలో శనివారం భగవాన్ సత్యసాయి బాబా 99వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో సత్య సాయిబాబా భక్తులు, అదే విధంగా సత్యసాయి తాగునీటి పథకం లో పనిచేసే కార్మికులు సత్య సాయిబాబా చిత్ర పటానికి పూల మాలలు వేసి, కాయ, కర్పూరం సమర్పించి, కేక్ కట్ చేసి భక్తులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా నల్లమాడ ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రి లో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ సత్య సాయి బాబా దేశ విదేశాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని, బాబా భక్తులు ప్రతి చోట ఉండడం తో పాటు సేవా కార్యక్రమాలు నిరంతరం జరుపుతున్నారని పేర్కొన్నారు. సత్య సాయి బాబా ప్రజల మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి భక్తులకు ఎల్లవేళలా తన కరుణ కటాక్షములను ప్రసాదిస్తున్నారని పేర్కొన్నారు. సత్యసాయిబాబా సేవలను ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు , సత్య సాయి తాగునీటి పథకం కార్మికులు వెంకటేష్, శంకర్, సుధాకర్, నాగ భూషణం, సిసి శ్రీనివాసులు, ఆదిమూలం అశోక్ కుమార్, పాల అంజనమ్మ, పి. కిష్టప్ప, మంజునాథ్ రెడ్డి, కె బయారెడ్డి, కె.బి. మంజునాథ రెడ్డి, డి. హనుమంత్ రెడ్డి, ఎం. రవికుమార్, సోను, నితీష్ కుమార్ నాయక్, ఎస్. కేశవరెడ్డి, హనుమత్ రెడ్డి, ఎస్ సూర్య నారాయణ రెడ్డి, విశ్వనాథ్, సిపి చంద్ర, ఎం నరసింహులు, బాబా భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు



తాడిమర్రి మేజర్ న్యూస్ : తాడిమర్రి లో సత్యసాయి భజన మండలి సత్య సాయి భజన మండలి అధ్వర్యంలో శనివారం నాడు ఘనంగా సత్య సాయి బాబా వారి జన్మదిన కార్యక్రమం నిర్వహించారు. మొదట గా శ్రీ తూర్పుముఖ ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు చేసి, శ్రీ సత్య సాయి బాబా చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అన0తరం బాబా వారి చిత్ర పటం గ్రామంలో ఉరు ఎరుగింపు చేసారు. తదుపరి ప్రధాన రహదారిలో స్వామి చిత్ర పటం వుంచి పూజ చేసి , టెంకాయలు కొట్టి, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా సత్యసాయి భజన మండలి తాడిమర్రి మండల అధ్యక్షులు బూరిశెట్టి శంకరనారాయణ గుప్తా మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా కలియుగ నడచిన దేవుడు అని , అదేవిదంగా అయన నిత్యం మా దాహార్తి తీరుస్తున్న జల ప్రదాత అని, అపర భాగిరథుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్రాస్ పుల్లయ్య సత్యసాయి భజన మండలి తాడిమర్రి మండల అధ్యక్షులు బూరిశెట్టి శంకరనారాయణ గుప్తా, గాదం శెట్టి రమేష్, గంగాధర గుప్తా ,జి కృష్ణమూర్తి ,పార్నపల్లి శ్రీనివాసులు, వీరబొమ్మ నగేష్, ముంటి మడుగు మారుతీ , నారాయణస్వామి (చిట్టి) సత్య సాయి భజన మండలి తాడిమర్రి స్పిరిచువల్ కోఆర్డినేటర్ బండారు బద్రీనాథ్ గుప్తా బండారు అతుల్య గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభను విజయవంతం చేయండి

**హీరేహాళ్ మేజర్ న్యూస్ :** డి హీరేహాళ్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం యుటిఎఫ్ మండల స్వర్ణోత్సవ మహాసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి ,గోవిందరాజులు గారు , ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య గారు హాజరయ్యారు .మండల స్వర్ణోత్సవ మహాసభల సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గార్లు మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘం 1974 లో ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహాసభలు పురస్కరించుకొని 2025 జనవరి ,5,6,7,8 తేదీలలో కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి స్వర్ణోత్సవ మహాసభలు నిర్వహిస్తున్న సందర్భంగా రాష్ట్రస్థాయి స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారుపిలుపునిచ్చారులి లి యుటిఎఫ్ ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసి వాటి పరిష్కారం కోసం యుటిఎఫ్ సంఘం శక్తి వంచన లేకుండా కృషిచేసిందన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల శాఖ ఈ సమావేశం నందు పలు తీర్మానాలు ఆమోదించింది %+శీమీ% 117 రద్దుచేసి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని, ఉన్నత పాఠశాలలో సమాంతరం మీడియం తో పాటు తెలుగు మీడియం ని కొనసాగించాలని, హైస్కూల్స్ పనివేళ మార్పు తక్షణమే విరమించుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలు, దాదాపు 25వేల కోట్లు ప్రభుత్వము ఉద్యోగులకు చెల్లించాలని పెండింగ్లో ఉన్న 11 వ పిఆర్సి బకాయిలు డిఏ సరెండర్ లీవ్స్ బకాయిలు తక్షణమే చెల్లించాలని 12 పిఆర్సి ప్రభుత్వం ప్రకటించాలని లేనిచో 30% మధ్యంతర భృతి అయ్ ఆ ర్ ప్రకటించాలని వారి సందర్భంగా తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శులు రవికుమార్ నాయక్ , హనుమంత




రెడ్డి, డి హీరేహల్ స్కూల్ సీనియర్ పాఠశాల సహాయకులు నాగరాజు ,మండల గౌరవాధ్యక్షులు ,హనుమంతప్ప , అధ్యక్షులు ఆర్ ,మోహన్ బాబు ప్రధాన కార్యదర్శి జి ,రామాంజనేయులు కోశాధికారి వన్నూరప్ప , యుటిఎఫ్ సీనియర్ నాయకులు, వెంకోబ్రావ్ తెలుగు ఉపాధ్యాయులు ఉరుకుందప్ప ఉపాధ్యాయులు మండల నాయకులు తిప్పేస్వామి, ఉపాధ్యాయులు శశిధర్, హనుమంతప్ప, రమేష్, నాగరాజు,నాగలింగయ్య పద్మనాభరావు,అరుణ్ కుమార్, మహిళా ఉపాధ్యాయునిలు గాయత్రి, శాంతకుమారి ,జ్యోతి, నాగవేణి,జయశ్రీ, హెచ్ సునీత, వి ,సునీత, కేదారేశ్వరి, విజయభారతి పాల్గొన్నారు.

**యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గ ఎంపిక :** గౌరవ అధ్యక్షులు, తొండ హనుమంతప్ప, అధ్యక్షులు . మోహన్ బాబు, ప్రధాన కార్యదర్శి, జి రామాంజనేయులు, సహాధ్యక్షులు, జి ఎస్ హనుమంతప్ప, సహాధ్యక్షురాలు, ఏ కుసుమావతి, కోశాధికారి బి . వన్నూరప్ప

**మండల కార్యదర్శులు :** పీ తిప్పేస్వామి, జిహెచ్ రామచంద్రప్ప, ఎం శశిధర్ . అరుణ్ కుమార్, డి హరినాథ్, జి ఆర్ రమేష్,సునీత లిజిల్లా మహాసభ ప్రతినిధులు : హెచ్. హుస్సేన్, లోకాభిరాముడు ఆడిట్ కమిటీ కన్వీనర్, వెంకోబ్రావ్ సభ్యులు, జయసింహ, స్వామినాథరెడ్డి ఉరుకుందప్ప, గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## 26న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**ఓబులదేవర చెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ దేశంలో జల జీవన్ మిషన్ పేరుతో తాగునీరు ఇంటింటికి కొల్లాయి లు ఇస్తామన్న, నీటి మీటర్లు బిగించి తాగునీటిని ప్రైవేట్ పరం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం దీనిని వ్యతిరేకించడం లేదు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా సిపియు డబ్ల్యు ఎస్, శ్రీరాంరెడ్డి, సత్యసాయి వాటర్ సప్లై కాంటాక్ట్ కార్మి కులు శాశ్వత స్వభావం కలిగిన ఈ పనిలో పని చేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు.కార్మిక సంక్షేమ చట్టాలు పిఎఫ్.ఈఎస్ఐ. బోనస్ అమలు చేయాలని,దుర్మార్గమైన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, భవన నిర్మాణం హమాలీ, ఆటో రవాణా రంగం తదితర అసంఘటిత కార్మికులకు సమగ్ర సామాజిక సంక్షేమం అమలు



చేయాలని, ఉపాధి హామీ పని దినాలు 200లకు పెంచి రోజు వేతనం 600లకు పెంచాలి పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టం అమలు చేయాలన్న డిమాండ్ తో కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ జిల్లా కార్యదర్శి పెడబల్లి బాబా, మండల నాయకులు రమణ, శ్రీరాములు, కుల్లాయప్ప, రామారావు, శ్రీనివాసులు, వేణు, శివ, అంజి, భాష, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సత్యసాయి జయంతి వేడుకలు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెడపల్లి ఉన్నత పాఠశాలలో శ్రీ సత్యసాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ ఆర్గనైజింగ్ కమిటీ నాగేష్, వైద్య శాఖ అధికారి డాక్టర్ కుల్లాయప్ప నాయక్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, చెన్న కృష్ణారెడ్డి పాల్గొని, సత్య సాయి బాబా మానవాళికి అందించిన సేవలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. తొలుత శ్రీ సత్య సాయి చిత్రపటానికి పూలమా లలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులందరికీ ప్రసాదాలను పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశులు రామమూర్తి ,నాగభూషణం, సురేష్ ,సూర్యనారాయణ, పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.




## స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి



కదిరి, మేజర్ న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అన్ని రకాల వ్యవసా య పంటలకు డాక్టర్ స్వామినాథన్ రైతు కమిషన్ సిఫారసులు అమలు చేయాలని అమలు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఉత్పత్తి ఖర్చుకు అదనంగా 50 శాతం కలిపి కనీస మద్దతు ధర నిర్ణయించాలని, రైతు ఆత్మహత్యల నివారణకు రుణ ఉపశమన చట్టం చేయాలని, వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం ఆపాలని, లేబర్ కోడ్ బిల్లులు రద్దు చేయాలని, అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా రైతు, కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 26న కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఏపీ రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బిరెడ్డి, సిఐటియు నాయకులు జి.ఎల్. నరసింహులు, జగన్మోహన్, ముస్తక్, రామ్మోహన్, రఫీ, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంపేట పంచాయితీలో ఫాగింగ్ నిర్వహణ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము అర్బన్ నియోజకవర్గంలోని రుద్రంపేట పంచాయితీలో దోమల నియంత్రణ కోసం పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా ఆధ్వర్యంలో కార్మికులు శనివారం సాయంత్రం ఫాగింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా హిదయతూల్లా మాట్లాడుతూ దోమల వ్యాప్తిని అరికట్టి ప్రజల ఆరోగ్య భద్రత కోసం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాల మేరకు పంచాయితీలో ఫాగింగ్ చేపట్టినట్లు తెలిపారు. తరచూ ఫాగింగ్ చేయడం ద్వారా పంచాయితీలో దోమల వ్యాప్తిని అరికట్టడం జరుగుతుందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయితీలో మురుగు కాలువలు, వీధులను కూడా ప్రతి రోజు కార్మికులతో శుభ్రం చేయిస్తూ పారిశుద్య పనులు చేపడుతున్నట్లు హిదయతుల్లా తెలియజేశారు.





## ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల మైదానంలో ఫుట్బాల్ క్రీడా పోటీలు

మడకశిర మేజర్ న్యూస్:ఆర్డిటి మరియు ఏ ఎస్ ఏ వారి ఫుట్బాల్ లీగ్ పోటీలను మడకశిర జూనియర్ కళాశాల మైదానంలో ఫుట్బాల్ అసోసియేషన్ నిర్వహించడం జరిగింది ఈ క్రీడా పోటీలలో మడకశిర,అగళి,పరిగి,నార్త్ సౌత్ అండర్,08,10 జట్లు పాల్గొన్నాయి. అన్ని జట్లు కూడా హెూరహెూరిగా తలబడ్డాయి. ఫైనల్ గా మడకశిర బి జట్టు ఆర్ డి టి క్వాలిఫైడ్ మ్యాచ్ కు సెలెక్ట్ కావడం జరిగింది.ఫిజికల్ డైరెక్టర్లు నాగభూషణం, ప్రకాష్,బాలాజీ,జగదీష్,న్యాయ నిర్ణేతలుగా పాల్గొనడం జరిగింది ఈ ఆటల పోటీలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన రాజా,రామాంజనేయులు,రిపోర్టర్ వేణు,నవీద్, తదితరులు. పాల్గొన్నారు.

## జేసీ నివాసంలో ఘనంగా పుట్టపర్తి సత్యసాయి బాబా వేడుకలు



తాడిపత్రి మేజర్ న్యూస్ :తాడిపత్రి పట్టణం లోని మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి స్వగృహం నందు శనివారం పుట్టపర్తి సత్య సాయి బాబా 99 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్బంగా జెసి ప్రభాకర్ రెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా ప్రజల దాహర్తి తీర్చిన నిజమైన దేవుడు సత్యసాయి బాబా అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రహీం, టిడిపి నాయకులు ఎస్వి రవీంద్రారెడ్డి, హరినాథ్ రెడ్డి, సోమశేఖర్ నాయుడు, టిడిపి కార్యకర్తలు,జేసీ అభిమానులు పాల్గొన్నారు.

## బధిరుల క్రికెట్ టోర్నీకి భోజన వసతి...

### రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించిన తెలుగు యువత జిల్లా అధ్యక్షులు తొండపునాటి రమేష్ రాయల్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఈనెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు అనంతపురం ఆర్డిటి క్రికెట్ స్టేడియంలో ఆల్ ఇండియా డెఫ్ అండ్ డెంబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బదిలీల అండర్ 19 ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్లో క్రీడాకారుల ఆహార వసతి కోసం అసోసియేషన్ వారు మాజీ ఆర్టీసీ గౌరవ అధ్యక్షులు, అనంతపురం జిల్లా తెలుగుదేశం యువత ఉపాధ్యక్షులు తొండపునాటి రమేష్ రాయల్ ని సంప్రదించారు. వెంటనే స్పందించిన రమేష్ శనివారం ఆయన స్వగృహం వద్ద అసోసియేషన్ సభ్యులకు భోజన వసతి కోసం రూ. 10000 ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో గురుమూర్తి, వలి చంద్రశేఖర్, హర్ష సుదర్శన్, మధు, మల్లికార్జున, బాబావలి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## బెలుగుప్ప కళ్యాణదుర్గం మండలాల్లో పర్యటించిన డ్వామా పిడి సలీం భాష...

- క్షేత్రస్థాయిలో పనులు తనిఖీ..
- కూలీలతో మమేకమై చర్చించిన పిడి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బెలుగుప్ప, కళ్యాణదుర్గం మండలాల్లో క్యాటిల్ షెడ్, రూఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్, ఫారం పాండు పనులను తనిఖీ చేశారు. ఉపాధి హామీ యొక్క హాజరు పట్టికను పరిశీలించారు. అందులో ఎటువంటి లోటుపాట్లు లేవని, కూలీలతో మమేకమై మీకు రోజువారి వేతనం ఎంత కూలీ వస్తుంది అని పిడి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మండల స్థాయి ఉపాధి హామీ పథక సిబ్బందితో పిడి సలీం భాష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీవో, ఈసీ లు, టిఏ వారిగా వారి లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. సమీక్షలో ఏపీడీలు(ఉరవకొండ క్లస్టర్, కళ్యాణదుర్గం క్లస్టర్) ఎంపీడీవోల ఇతర ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## మరిగెమ్మ జన్మదిన వేడుకల్లో పాలఎకరి కులస్థులు

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నల్లగొంద్రాయనిపల్లి వద్ద ఉన్న మరిగెమ్మ దేవాలయం లో శనివారం మరిగమ్మ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగ మరిగెమ్మ జన్మదినంకు ముఖ్య అతిథిగ మండల తొగటవీర క్షత్రీయ సంఘం అద్యక్షులు సిసి హరి హజరయ్యారు, అమ్నవారికి ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారికి సేవ చేసారు. అనంతరం పాలఎకరి కులస్థులు సిసి హరికి శాలువాతో సన్మానం చేసీ, పూల మాలలు వేసీ,అమ్మవారి జన్మదిన వేడుకలు జరిపారు,కేక్ కట్ చేసి పాల ఏకరి కులస్థులకు తినిపించి, అమ్మవారి కృపా, కటాక్షాలు, అమ్మవారి ఆశీస్సులు గ్రామం మీద ఉండాలని సిసి హరి ఆకాంక్షించారు.

